
ప్రజాశక్తి


బుధవారం 26 జూన్ 2024 | 8 పేజీలు



తిరుపతి



చిత్తూరు



మీ ఆశిస్సుల కోసం వచ్చా

- కృష్ణాజలాలతో కరువు తీరుస్తా
- మోడల్ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతా
- ఎయిర్‌కార్గో ద్వారా విదేశాలకు ఎగుమతులు
- మల్లనూరు, రాళ్లబూదుగూరు మండలాల ప్రతిపాదన
- కుప్పంలో చంద్రబాబు వరాల జల్లు

ప్రజాశక్తి - తిరుపతి బ్యూరో, శాంతిపురం

'ప్రజాక్షేత్రంలోకి వెళ్లేముందు మీ ఆశిస్సుల కోసం వచ్చా... కుప్పం ప్రజలకు శిరస్సు వంచి పాదాభివందనం చేస్తున్నా... కుప్పంను ఐదేళ్లలో అన్ని విధాలా అభివృద్ధి చేసి రుణం తీర్చుకుంటా..' అని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఉద్వేగభరితంగా ప్రసంగించారు. రాష్ట్ర ప్రజల భవిష్యత్‌ను తిరగ రాస్తానన్నారు. మల్లనూరు, రాళ్లబూదుగూరు మండలాల ప్రతిపాదనలకు బాబు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చారు.

రెండు రోజుల పర్యటనలో భాగంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పిఇఎస్ మెడికల్ కళాశాలలో ఏర్పాటు చేసిన హెలిప్యాడ్ వద్దకు తరువాయి సెంటర్‌స్ప్రెడ్‌లో..

శెట్టిపల్లి భూ బాధితులకు న్యాయం చేయండి

స్థలాలను పరిశీలించిన కమిషనర్ అదితిసింగ్

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం)

శెట్టిపల్లి భూముల్లో ఫ్లాట్లను కొనుగోలు చేసి పిల్లల భవితపై ఆశలు పెట్టుకున్న వేలాదిమంది ఫ్లాట్ల దారులకు భూ సమస్యను పరిష్కరించి న్యాయం చేయాలని తిరుపతి నగరపాలక సంస్థ కమిషనర్ అదితిసింగ్‌ను సిపిఎం నగర కార్యదర్శి టి.సుబ్రహ్మణ్యం, శెట్టిపల్లి ఫ్లాట్ల బాధితుల కమిటీ కన్వీనర్ రాధాకష్ణ కోరారు. మంగళవారం కమిషనర్ అదితిసింగ్ అర్బన్ మండల రెవెన్యూ అధికారులతో కలిసి శెట్టిపల్లి భూములను పరిశీలించారు. నూతన ప్రభుత్వం ఏర్పడ్డాక తొలి ప్రజా ఫిర్యాదుల వేదికలో సోమవారం శెట్టిపల్లి భూ బాధితులు ఇచ్చిన వినతితో నగరపాలక సంస్థ కమిషనర్ నేరుగా భూములను పరిశీలిస్తానని చెప్పారు. ఆ మేరకు వచ్చిన కమిషనర్‌కు శెట్టిపల్లి భూముల్లో ఫ్లాట్లు కొనుగోలు చేసిన ఎంతోమంది భూముల సమస్య పరిష్కారం అవుతుందన్న ఆశతో ఎదురుచూసి చూసి చాలామంది మరణించారని తెలిపారు. గతంలో శెట్టిపల్లె భూ సమస్యకు గత చంద్రబాబు ప్రభుత్వ హయాంలో అప్పటి జిల్లా కలెక్టర్ ప్రద్యుమ్న ప్రత్యేక చొరవ తీసుకొని ల్యాండ్ పూలింగ్ ద్వారా శెట్టిపల్లి భూ బాధితులకు సరైన పరిష్కారం చూపుతామని కార్యాచరణ మొదలుపెట్టారు. అయితే అటు తర్వాత రాష్ట్రంలో ప్రభుత్వం మారడం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందన్నారు. వైసిపి హయంలోనైనా శెట్టిపల్లి భూములకు పరిష్కారం దక్కుతుందా అని ఎదురుచూస్తున్న వారికి ప్రొసీడింగ్స్ ఇచ్చి నిమ్మకుండి పోయారని అన్నారు. ప్రస్తుతం ప్రొసీడింగ్స్ అందుకున్న ఫ్లాట్స్ కొనుగోలుదారులకు రెండు సెంట్లు ఇవ్వాలని, అసంపూర్తిగా ఉన్న లేఅవుట్ డిజైనింగ్ త్వరగా పూర్తి చేయాలన్నారు. గతంలో చంద్రబాబు ఆకాంక్ష మేరకు శెట్టిపల్లి భూముల్లో ఐటీ కారిడార్ను ఏర్పాటు చేసి ఇక్కడి ప్రాంత వాసులకు ఉపాధి అవకాశాలు కల్పిస్తామని అప్పట్లో ప్రకటించారన్నారు.



అధికారుల నుండి వివరాలు తెలుసుకుంటున్న కమిషనర్ అదితిసింగ్

ప్రస్తుతం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రకటించిన ఐటీ కారిడార్ ఏర్పాటు చేస్తే వేలాదిమంది నిరుద్యోగులకు ఉపాధి కల్పించడంతోపాటు, శెట్టిపల్లి భూ బాధితులకు న్యాయం జరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. వీలైనంత త్వరగా లేఅవుట్ డిజైనింగ్ కు టెండర్లు ఆహ్వానిస్తామని, త్వరితగతిన శెట్టిపల్లె భూ సమస్య పరిష్కారం కోసం ప్రయత్నం చేస్తానని కమిషనర్ హామీ ఇచ్చారు. ఇందుకు గతంలో పనిచేసిన రెవెన్యూ అధికారులను అడిగి పూర్తి వివరాలు తెప్పించుకుంటానన్నారు. కమిషనర్ వెంట తిరుపతి అర్బన్ మండల డిప్యూటీ తహసిల్దార్ అశోక్, ఆర్ ఐ జానీ భాష, సర్వేయర్ వెంకటరమణ, వీఆర్వో భూపతి ఆచారి, సిపిఎం నగర కార్యదర్శివర్గ సభ్యులు వేణుగోపాల్, బుజ్జి, ఎన్ డి శ్రీను, నాయకులు శ్రీనివాసులు, కంచి రాజేంద్ర, సురేష్, పార్థసారథి, చిన వెంకటయ్య, కష్ణ, శెట్టిపల్లి ఫ్లాట్ల బాధితులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

శ్రీవారిని దర్శించుకున్న నటి శ్రీలీల



ప్రజాశక్తి -తిరుమల

తిరుమల వెంకటేశ్వర స్వామివారిని ప్రముఖ తెలుగు సినిమా హీరోయిన్ శ్రీలీల మంగళవారం ఉదయం దర్శించుకున్నారు. వీఐపీ విరామ దర్శన సమయంలో ఆమె స్వామి వారి సేవలో పాల్గొన్నారు. టీటీడీ ఆలయ అధికారులు శ్రీలీలకు స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శనం అనంతరం రంగనాయకుల మండపంలో పండితులు అమెకు ఆశీర్వచనం చేసి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. స్వామివారి అష్టదళ పాద పద్మారాధన సేవలో ఆమె పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. వరుస సినిమాలతో దూసుకుపోతున్న శ్రీలీలకు 'రాబిన్ హుడ్' అనే కొత్త చిత్రంలో నటించే అవకాశం వచ్చింది. ఈ సందర్భంగా శ్రీలీల మాట్లాడుతూ.. శ్రీవారిని దర్శించుకోవడం చాలా సంతోషకరం గా ఉందన్నారు. ఏదైనా మొదలు పెట్టేటప్పుడు స్వామి వారిని దర్శించుకోవడం అలవాటని తెలిపారు. త్వరలో రాబిన్ హుడ్ చిత్రంలో నటిస్తున్నట్లు ఆమె తెలిపారు.

సఖి వన్ స్టాప్ సెంటర్ పరిశీలించిన యోగేష్ దూబే

ప్రజాశక్తి -తిరుపతి టౌన్

తిరుపతిలోని ఓల్డ్ మెటర్నిటీ హాస్పిటల్ ఆవరణలో ఏర్పాటు చేయబడిన సఖి వన్ స్టాప్ సెంటర్, గహ హింస చట్టం విభాగం కేంద్రాలను జాతీయ మానవ హక్కుల కమిషన్ స్పెషల్ మానిటర్ డా. యోగేష్ దూబే సందర్శించి పలు సూచనలు చేశారు. బాధితులకు అందుతున్న సేవలను అడిగి తెలుసుకున్నారు. కేంద్రం పనితీరు మెరుగు పరచాలన్నారు. సఖివన్ స్టాప్ సెంటర్‌లో ఖాళీగా ఉన్న ఉద్యోగాలను త్వరగా భర్తీ చేయాలని ఆదేశించారు. వీలైనంత త్వరలో ఈ విభాగాలను ప్రత్యేక భవనాల్లోకి మార్పు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో స్త్రీ శిశు సంక్షేమ, సాధికారిత అధికారిణి ఎస్.జయలక్ష్మి, జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ శేఖర్, అడ్మిన్ సుజాత, కౌన్సిలర్ సుగుణ పాల్గొన్నారు.

'అపోలో'కు అంతర్జాతీయ గుర్తింపు

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్:

భారత దేశంలోనే మొట్టమొదటిసారిగా చిత్తూరు - అపోలో విశ్వవిద్యాలయంకు స్విజర్లాండ్లె-జెనీవాలోని అంతర్జాతీయ మెడికల్ ఇన్ఫర్మాటిక్స్ అసోసియేషన్ గుర్తింపు లభించింది. ఈ గుర్తింపు ద్వారా విద్యార్థులకు వైద్య, సాంకేతిక రంగాలలో అంతర్జాతీయంగా వివిధ ప్రాజెక్టులు చేయడానికి అవకాశం లభిస్తుంది. ముఖ్యంగ వైద్యరంగంలో కృత్రిమ మేధస్సు, వివిధ వైద్య సమాచారంను విశ్లేషించుటకు ఈ గుర్తింపు విద్యార్థులకు వైద్యులకు ఎంతగానో ఉపయోగ పడుతుంది. గుర్తింపు ద్వారా ప్రపంచాలోనే ప్రతిష్టాకరమైన వివిధ విశ్వవిద్యాలయంలతో పాటు అపోలో యూనివర్సిటీ కూడా జత కావటం పట్ల యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ వినోద్ భట్, రిజిస్ట్రార్ పోత రాజు, అపోలో నాలెడ్జ్ సిటీ అధికారి నరేష్ కుమార్‌రెడ్డి, ప్రొఫెసర్ సత్యనారాయణ హర్షం వ్యక్తం చేశారు.

అభ్యర్థులు తుది ఎన్నికల వ్యయ వివరాలివ్వాలి : డిఆర్ఒ

ప్రజాశక్తి - తిరుపతి టౌన్



సార్వత్రిక ఎన్నికలు 2024లో పార్లమెంటు, అసెంబ్లీ నియోజకవర్గాలకు పోటీ చేసిన అభ్యర్థులు వారి తుది ఎన్నికల వ్యయ వివరాలను, అకౌంట్ల వివరాలను ఎన్నికల వ్యయ పరిశీలకులకు సమర్పించాలని జిల్లా రెవెన్యూ అధికారి పేర్కొన్నారు. మంగళవారం ఉదయం స్థానిక కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో పార్లమెంటు, అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించి పోటీ చేసిన అభ్యర్థుల ఎన్నికల ఖర్చుపై పార్టీల ప్రతినిధులతో, అసిస్టెంట్ ఎక్స్పెండిచర్ అధికారులతో డిఆర్ఓ పెంచల కిషోర్, జిల్లా ఎన్నికల వ్యయ నోడల్ అధికారి చరణ్ రుద్రరాజు తో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా డిఆర్ఓ మాట్లాడుతూ ఎన్నికల్లో పోటీ చేసిన అభ్యర్థులు వారి ఎన్నికల ఖర్చుకు సంబంధించి తుది వ్యయ వివరాలను, అకౌంటు వివరాలను ఈ నెల 30వ తేదీలోగా సంబంధిత నియోజక వర్గ వ్యయ పరిశీలకులకు సమర్పించాలని అన్నారు.

గంగమ్మ జాతరలో పులివర్తి సుధారెడ్డి

ప్రజాశక్తి-తిరుపతి (మంగళం)

చంద్రగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే పులివర్తి నాని సతీమణి పులివర్తి సుధారెడ్డి మంగళవారం మంగళం పరిధిలోని బిటిఆర్ కాలనీ 20వ లైన్ వద్ద ఉన్న నడివీధి గంగమ్మ జాతరలో పాల్గొన్నారు. అమ్మవారికి పట్టుసారెను సమర్పించారు. టిడిపి నాయకులు స్వాగతం పలికి అమ్మవారి దర్శనం చేయించారు.



అమ్మవారికి సారె తీసుకెళుతున్న పులివర్తి సుధారెడ్డి

ప్రతిరోజూ నీటి సాంద్రత పరీక్షలు నిర్వహించాలి : కమిషనర్

ప్రజాశక్తి -తిరుపతి టౌన్

నగరంలోని అన్ని వీధులు శుభ్రంగా ఉంచాలని, ప్రతిరోజూ తాగునీటి సాంద్రత పరీక్షలు నిర్వహించి నిర్ణీత సమయంలో పంపిణీ చేయాలని నగరపాలక సంస్థ కమిషనర్ అదితి సింగ్ సిబ్బందిని ఆదేశించారు. మంగళవారం తెల్లవారుజామున నగరంలోని లీలా మహల్ కూడలి వద్ద ఉన్న మస్టర్ గదిని పరిశీలించి హాజరు పట్టికను పరిశీలించారు. ప్రతి రోజూ అందరూ తప్పకుండా హాజరు నమోదు చేసుకుని విధులకు వెళ్లాలని అధికారులను ఆదేశించారు. లీలామహల్ కూడలి నుండి కరకంబాడి మార్గంలో ఇంటింటి చెత్త సేకరణ, పారిశుధ్య పనులను పరిశీలించారు. పలు చోట్ల మురుగు కాలువల్లో చెత్త పేరుకు పోయి ఉండడంతో వెంటనే తొలగించాలని ఆదేశించారు. అక్కడ నుండి తిమ్మినాయుడుపాలెం వద్ద గల గోదాదేవి మార్గంలో యంత్రాల ద్వారా జరుగుతున్న పారిశుధ్య పనులను పరిశీలించారు. అనంతరం జీవకోనలోని అంతర్గత వీధుల్లో పారిశుధ్య పనులను పరిశీలించారు. మురుగునీటి కాలువలు శుభ్రం చేయాలని, కొన్ని చోట్ల మరమ్మతులు చేసి మురుగు నీరు సాఫీగా వెళ్లేలా చేయాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. కమిషనర్ వెంట హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్ రెడ్డి, డి .ఈ. విజయకుమార్ రెడ్డి, శానిటరీ సూపర్ వైజర్స్ చెంచయ్య, సుమతి ఉన్నారు.



పారిశుధ్య కార్మికుల సమస్య పరిష్కరిస్తాం

తిరుపతి మునిసిపల్ కార్పొరేషన్ పారిశుధ్య కార్మికుల సమస్యలను అన్నింటిని చర్చించి పరిష్కరించేందుకు కషి చేస్తామని కమిషనర్ అదితిసింగ్ ఐఏఎస్ తెలిపారు. తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ వర్కర్స్ యూనియన్ నాయకులతో నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో కమిషనర్ మాట్లాడుతూ కార్మికులు తెలుపుతున్న సమస్యలన్నీ సహేతుకంగా ఉన్నాయని, ఆయా సమస్యల పరిష్కారానికి త్వరలోనే కషి చేస్తామన్నారు. మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ప్రెసిడెంట్ తులసేంద్ర, వైస్ ప్రెసిడెంట్ దొరస్వామి, జనరల్ సెక్రెటరీ మదన్ మోహన్ రెడ్డి మాట్లాడుతూ తమ సమస్యలపై గత కొంతకాలంగా తెలియజేస్తున్న అధికారులు స్పందించకపోవడం విచారకరమన్నారు. ముఖ్యంగా ఈఎస్ఐ, ఈపీఎఫ్, బీమా సౌకర్యాలపై త్వరగా నిర్ణయం తీసుకోవాలన్నారు. ముఖ్యంగా కార్మికుల ఇళ్ల స్థలాల సమస్యలు పెండింగ్లో ఉన్నదని దాన్ని వెంటనే పరిష్కరించేందుకు కషి చేయాలని కోరారు. ఈ సమావేశంలో అదనపు కమిషనర్ చరణ్ తేజ్ రెడ్డి, సూపరింటెండెంట్ ఇంజనీర్ తిరుమాలిక మోహన్, మునిసిపల్ ఇంజనీర్లు చంద్రశేఖర్, వెంకట్రామి రెడ్డి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్ రెడ్డి, డిఈ విజయకుమార్ రెడ్డి, మేనేజర్ చిట్టిబాబు పాల్గొన్నారు.

కలుషిత నీరు తాగడం వల్లే విద్యార్థులకు అస్వస్థత

- ఇన్‌ఛార్జి కలెక్టర్ ధ్యానచంద్ర హెచ్‌ఎం



గురుకుల పాఠశాలలో కారణాలు అడిగి తెలుసుకుంటున్న ఇన్‌ఛార్జి కలెక్టర్ ధ్యానచంద్ర హెచ్‌ఎం

ప్రజాశక్తి - గూడూరు టౌన్ : గూడూరు పురపాలక పరిధిలోని చెన్నూరు గిరిజన గురుకుల పాఠశాలను ఇన్‌ఛార్జి కలెక్టర్ ధ్యాన చంద్ర హెచ్‌ఎం మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. రెండు రోజుల క్రితం హాస్టల్‌లో కలుషిత నీరు తాగడంతో సుమారు 20 మంది విద్యార్థులు తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. అస్వస్థతకు గురైన వారిలో ప్రస్తుతం ఆరుగురు విద్యార్థులు నెల్లూరులోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. మిగిలిన విద్యార్థుల ఆరోగ్యం నిలకడగా ఉండడంతో హాస్టల్‌కు తరలించి వైద్యుల పర్యవేక్షణలో ఉంచారు. పాఠశాలలోని ఆర్వో ప్లాంట్, బోరును తనిఖీ చేశారు. పాఠశాలలో చికిత్స పొందుతున్న విద్యార్థులను పరామర్శించి వారి ఆరోగ్య పరిస్థితిపై వైద్యులను ఆరా తీశారు. ఈ సందర్భంగా ఇన్‌ఛార్జి కలెక్టర్ మాట్లాడుతూ తాగునీరు కలుషితం కారణంగా విద్యార్థులు అస్వస్థతకు గురైనట్లు వెల్లడించారు. మిగిలిన విద్యార్థులకు ఎలాంటి అనారోగ్య సమస్యలు రాకుండా ముందస్తు చర్యల్లో భాగంగా మిగిలిన విద్యార్థులకూ అన్ని రకాల వైద్య పరీక్షలు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. సమస్య పరిష్కారం అయ్యేవరకు తాగునీటిని బయట నుండి తీసుకొచ్చి విద్యార్థులకు అందించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో గూడూరు ఆర్డీవో కిరణ్ కుమార్, డిఎం అండ్ హెచ్‌వో శ్రీ హరి, పురపాలక కమిషనర్ వెంకటేశ్వర్లు , ఎంపీడీవో రాజశేఖర్, ఎంఈవో సనత్ కుమార్, ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ నంద కుమార్ , ఐటిడి ఏపివో రాణి, రూరల్ సీఐ వేణుగోపాల్ రెడ్డి , ప్రిన్సిపాల్ మధుసూదన్ పాల్గొన్నారు.

ఎర్రచందనం స్మగ్లర్ల అరెస్టు

- వాహనాల సీజ్

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): శేషాచలం అటవీ ప్రాంత పరిధి కడప జిల్లా మల్లేపల్లి అటవీ ప్రాంతంలో 15 ఎర్రచందనం దుంగలతో పాటు రెండు కార్లు, రెండు ద్విచక్రవాహనాలను, ఆరుగురు స్మగ్లర్లను అదుపులోకి తీసుకున్నట్లు టాస్క్ ఫోర్సు పోలీసులు మంగళవారం తెలిపారు. టాస్క్ ఫోర్సు ఇన్‌ఛార్జి, తిరుపతి అర్బన్ ఎస్పీ విహర్షవర్ధన్ రాజు ఆదేశాలతో టాస్క్ ఫోర్సు ఎస్పీ పీ.శ్రీనివాస్ సూచనలతో డీఎస్పీ చెంచుబాబు ఆధ్వర్యంలో ఆర్ఎస్ఐ మురళీధర్ రెడ్డి బృందం మంగళవారం కడప జిల్లా మల్లేపల్లి అటవీ ప్రాంతంలో కూంబింగ్ చేపట్టా రన్నారు. ఆటో నగర్ చేరుకునే సమయానికి అక్కడ కొందరు వ్యక్తులు రెండు కార్లలో ఎర్రచందనం దుంగలను లోడ్ చేస్తూ కనిపించారన్నారు. దీంతో వీరిని చుట్టుముట్టగా కొందరు పారిపోయారన్నారు. పాటుపోతున్న ఆరుగురు స్మగ్లర్లను అదుపులోకి తీసుకున్నామన్నారు. వీరిని కడప పట్టణానికి చెందిన యాతగిరి హరి (42), కొప్పిలి సుధాకర్ రెడ్డి (29), తమిళనాడు తిరువన్నామలై జిల్లాకు చెందిన ప్రభు(30), రమేష్ (31), రవి (34), అయ్యప్పన్ మునియన్ (29)లుగా గుర్తించామన్నారు. ఈ సంఘటనలో పారిపోయిన ఐదుగురి కోసం గాలింపులు ముమ్మరం చేశామన్నారు. ఈ సంఘటనపై తిరుపతి పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేశారన్నారు.

మాదక ద్రవ్యాల దుష్ప్రభావాలపై అవగాహన

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : పుత్తూరు సిద్ధార్థ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాలలో మాదక ద్రవ్యాల వల్ల కలిగే దుష్ప్రభావాలపై మంగళవారం సదస్సు నిర్వహిం చారు. ఈ సందర్భంగా స్పెషల్ ఎన్‌ఫోర్సు మెంటు బ్యూరో సీఐ వై ఉరుకుందమ్మ మాట్లాడుతూ విద్యార్థులు మత్తు పదార్థాలకు బానిసై తమ జీవితాలను నాశనం చేసుకుం టున్నారని తెలిపారు. మాదక ద్రవ్యాలు వాడటం వల్ల మానసి కంగా, శారీరకంగా పటుత్వం కోల్పోయి వారి భవిష్యత్తును, తల్లిదండ్రు లు వారిపై పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేసు కుంటు న్నారన్నారు. మాదక ద్రవ్యాలు వంటి వ్యస నాలకు విద్యార్థులు దూరంగా ఉండాలని సూచిం చారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్, పోలీస్ స్టేషన్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

టిడిపి నాయకుల అన్నదానం

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : నగరి నియోజక వర్గ ఎమ్మెల్యేగా గాలి భాను ప్రకాష్ మంచి మెజార్టీతో గెలుపొందిన నేపథ్యంలో పట్టణంలోని గేట్ పుత్తూరులో లక్ష్మీ గుడి వద్ద మంగళవారం అన్నదానం నిర్వహిం చారు. టిడిపి నాయకులు అమ్ములు, రాష్ట్ర వాణిజ్య ప్రధాన కార్యదర్శి డిఎస్ గణేష్, పట్టణ అధ్యక్షులు గాలి జీవరత్నం, పట్టణ ప్రధాన కార్యదర్శి ఎన్ఎన్ ధనపాల్, బాబ్జీ, వెంకటేష్, అరుణాచలం, జెసిబి బాబు, సాయి, మురళి, హరి ఈ కార్యక్రమం నిర్వహించారు.

ప్రత్యేక ఫిర్యాదుల స్వీకరణ : ఎస్ఈ

ప్రజాశక్తి- తిరుపతి డెస్క్: విద్యుత్తు ఉప కేంద్రాల్లో ప్రత్యేక ఫిర్యాదుల స్వీకరణ నిర్వహిస్తున్నట్లు ఎస్ఈ సురేంద్ర నాయుడు తెలిపారు. ఏర్పేడులో ఎస్ఈ సురేంద్ర నాయుడు మాట్లాడుతూ 24 వ తేదీ ప్రారంభ మైన ఈ కార్యక్రమం శనివారం వరకు సర్కిల్ పరిధిలోని 430 విద్యుత్తు ఉప కేంద్రాల్లో ప్రత్యేక ఫిర్యాదుల కార్యక్రమాన్ని సోమవారం ప్రారంభించా మన్నారు. మీటర్ల మరమ్మతులు, సర్వీసు వైర్ల మార్పు, అధిక బిల్లుల జారీ, విద్యుత్తు లైన్లు, మీటర్ల మార్పు, తదితర సమస్యలు పరిష్కరించు కుని కార్యక్రమాన్ని సద్విని యోగం చేసుకోవాలని కోరారు.

బడి ఈడు పిల్లలను బడికి పంపండి..

ప్రజాశక్తి-బుచ్చినాయుడు కండ్రిగ: బడి ఈడు పిల్లలను బడికి పంపాలని మండల విద్యాశాఖ అధికారి కే రవీంద్ర నాథ్, ముని సుబ్రహ్మణ్యం పేర్కొ న్నారు. బుచ్చినాయుడు కండ్రిగ మండ లం గాజుల పెళ్లూరు పంచాయ తీలోని ఆదిలక్ష్మి గిరిజన కాలనీ ఎంపిపి పాఠశాలలో మంగళవారం మండల విద్యాశాఖ అధికారి కే రవీంద్రనాథ్, ముని సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో 'నేను బడికి పోతా' కార్యక్రమం నిర్వహిం చారు. అనంతరం నీర్పాకోట వైసీ కాలనీలో ఎంఈవో మునిసుబ్రహ్మణ్యం విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం నాణ్యతను రుచిచూసి పరిశీ లిం చారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యా యులు పాల్గొన్నారు.



పాలాభిషేకం చేస్తున్న టిడిపి నాయకులు

ఉద్యోగాల సృష్టికర్త 'చంద్రబాబు': టిడిపి

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: ఉద్యోగాల సృష్టి కర్త ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడని టిడిపి బీసీ విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ ఎం.ఉమేష్ రావు కితాబిచ్చారు. ఎన్నిక ల ప్రచారంలో ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు మెగా డియస్సీ, పెన్షన్ పెంపు, ల్యాండ్ టైటలింగ్ యాక్ట్ రద్దు, అన్నా క్యాంటిన్ల పునరుద్ధరణ, నైపుణ్య గణన అమలు చేయడానికి పూనుకోవడం శు భపరిణామమన్నారు. ఈ సందర్భంగా స్థానిక పూసల వీధి కూడలిలో మంగళ వారం చంద్రబాబు చిత్ర పటానికి టీడీపీ నేతలు పాలాభిషేకం చేశారు.

ప్రజాశక్తి
www.prajasakti.com
చిత్తూరు - తిరుపతి
బుధవారం 26 జూన్ 2024

మీ ఆశిస్సుల కోసం వచ్చా..

(మొదటి పేజీ తరువాయి)

మంగళవారం మధ్యాహ్నం చేరుకోగానే రవాణా, క్రీడా శాఖా మంత్రి రాంప్రసాద్‌రెడ్డి స్వాగతం పలికారు. కలెక్టర్ సుమిత్‌కుమార్, అనంతపురం రేంజి డిఐజి షిమోషి, ఎస్పీ మణికంఠ చందోలు, జెసి పి.శ్రీనివాసులు, ఎంఎల్‌సి కంచర్ల శ్రీకాంత్, ఎంఎల్‌ఎలు ఎన్.అమరనాథ్‌రెడ్డి, గురజాల జగన్మోహన్, థామస్, గాలి భానుప్రకాష్, కె.ఆదిమూలం, పులివర్తి నాని, మాజీ ఎంఎల్‌సి రాజ సింహులు, గౌనివారి శ్రీనివాసులు, మాజీ ఎంఎల్‌ఎలు సికెబాబు, సుగుణమ్మ, బాబు, గాంధీ తదితరులు స్వాగతం పలికినవారిలో ఉన్నారు. తొలిసారి సిఎం హోదాలో కుప్పం నియోజకవర్గానికి విచ్చేసిన ముఖ్యమంత్రికి మహిళలు పూలు చల్లుతూ ఘనంగా స్వాగతం పలికారు. ప్రత్యేక వాహనంలో రోడ్డు మార్గాన మధ్యాహ్నం 1.18 గంటలకు బయల్దేరి శాంతిపురం మండలం జల్లిగానిపల్లి, చిన్నారిదొడ్డి గ్రామం వద్ద హంద్రీనీవా కాల్వలను పరిశీలించారు. తుమిశి వద్ద విభిన్న ప్రతిభావంతురాలు చైతన్య తనకు గుండె, కిడ్నీ ప్రాబ్లం ఉందని విన్నవించుకోగా, సాయం చేస్తామని హామీ ఇచ్చారు.



హంద్రీనీవా కాల్వను పరిశీలిస్తున్న సిఎం, హంద్రీనీవా మ్యాప్‌ను పరిశీలిస్తున్న చంద్రబాబు నాయుడు, వివరిస్తున్న అధికారులు



అనంతరం కడపల్లి వద్ద నిర్మాణంలో ఉన్న తన సొంత నివాస నిర్మాణ పనులను పరిశీలించారు. అనంతరం చంద్రబాబు బస్టాండ్ సమీపంలోని బహిరంగసభలో ప్రసంగించారు.

ఔటర్‌రింగ్ రోడ్డుతో పాటు లింక్ రోడ్లు వేస్తామని, పరిశుభ్రంగా కుప్పంను తీర్చిదిద్దుతానని చెప్పారు. కుప్పం మున్సిపాలిటీని అభివృద్ధి చేసి, మోడల్ మున్సిపాలిటీగా తయారు చేస్తానన్నారు. ఎన్టీఆర్ సుజల స్రవంతి ద్వారా మళ్లీ మినరల్ వాటర్ ఇస్తామన్నారు. ఇపుడే హంద్రీనీవా కాల్వను పరిశీలించామని, కృష్ణాజలాలు ఈ ఏడాది తీసుకొచ్చి, అన్ని చెరువులకు అనుసంధానం చేసి, కుప్పంలో కరువు లేకుండా చర్యలు తీసుకుంటానన్నారు. సాగునీరు ఇస్తే ఇక్కడి రైతులు బంగారం పండిస్తారని, టమోటాకు కోల్ట్‌స్టోరేజి ఏర్పాటు చేస్తానన్నారు. కూరగాయలు, పూలు, పండ్లు పండించే రైతులతో సొసైటీ ఏర్పాటు చేసి విదేశాలకు పంపేందుకు వీలుగా త్వరలోనే కుప్పంకు విమానాశ్రయం తీసుకొస్తానని చెప్పారు. కుప్పం నుంచి ఎయిర్‌కార్గో ద్వారా విదేశాలకు పంపిస్తామన్నారు. పేదరిక నిర్మూలనలో కుప్పం దేశానికి ఆదర్శం కావాలన్నారు. కుప్పం అభివృద్ధికి డెవలప్‌మెంట్ అథారిటీ ఏర్పాటు చేస్తామన్నారు. కుప్పంను మోడల్ బస్‌స్టేషన్‌గా తీర్చిదిద్దుతానన్నారు. వర్షంలోనూ చంద్రబాబు ప్రసంగం సాగింది. ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి నిర్మాణానికి చిత్తూరు జిల్లా స్వయం సహాయక సంఘాల మహిళల తరపున రూ.4.50 కోట్ల మెగా చెక్కును చంద్రబాబునాయుడుకు అందజేశారు.



సభకు తరలివచ్చిన జనం



చంద్రబాబుకు ఘనస్వాగతం పలుకుతున్న మహిళలు




అమరనాథరెడ్డి కినుకు.. బుజ్జగించిన చంద్రబాబు

ఎన్డీయే కూటమిలో నూతన ప్రభుత్వాన్ని చంద్రబాబునాయుడు ఏర్పాటు చేశారు. తొలి క్యాబినెట్‌లో పలమనేరు ఎంఎల్ఎ అమరనాథరెడ్డికి చోటు లభిస్తుందని జిల్లావాసులంతా ఊహించారు. అయితే రాష్ట్ర క్యాబినెట్ కూర్పులో అమరనాథరెడ్డికి చోటు దక్కలేదు. తొలిసారి కుప్పం నియోజకవర్గానికి చంద్రబాబు విచ్చేసిన సందర్భంగా కినుక వహించారు. పిఇఎస్ మెడికల్ కాలేజీ వద్ద ఏర్పాటు చేసిన హెలిప్యాడ్ వద్ద ఎంఎల్ఎలు అందరూ హాజరయ్యారు. అమరనాథరెడ్డి పుష్పగుచ్ఛం ఇవ్వకుండా దండం పెట్టి స్వాగతం పలికారు. దీంతో చంద్రబాబునాయుడు భుజం తట్టి తానున్నానని బుజ్జగించినట్లు సమాచారం.

పులివర్తి నాని ఆరోగ్యంపై ఆరా

కుప్పంలో ముఖ్యమంత్రిని కలిసిన చంద్రగిరి ఎంఎల్ఎ పులివర్తి నానిని ఆప్యాయంగా పలకరించారు. ఆరోగ్యం ఎలా ఉందని అడిగి తెలుసుకున్నారు. ఇంకా కొన్ని రోజులు విశ్రాంతి తీసుకోవాలని సూచించారు. చంద్రగిరిని అన్ని విధాలా అభివృద్ధి చేస్తానని మాట ఇచ్చారు. నిత్యం ప్రజలతో మమేకమై ఉండాలన్నారు.





సిఎంతో ఎమ్మెల్యే థామస్..



సిఎంతో ఎమ్మెల్యే ఆదిమూలం



సిఎంతో మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ

మూర్ఛవ్యాధిగ్రస్తులకు మెరుగైన చికిత్స

ప్రజాశక్తి - తిరుపతి సిటి

శ్రీపద్మావతి మల్టీ స్పెషాలిటీస్ క్లినిక్‌లో మూర్ఛవ్యాధిగ్రస్తులకు మెరుగైన చికిత్సనందిస్తున్నామని ప్రముఖ న్యూరాలజిస్టు, స్ట్రోక్ స్పెషలిస్ట్ క్లినికల్ ఎలక్ట్రోఫిజియోలజిస్టు డాక్టర్ టిఎన్ నాగేష్ తెలిపారు. స్థానిక భవానినగర్ సర్కిల్ సమీపంలోని ఆర్ఎస్ గార్డెన్ వద్దనున్న పద్మావతి ఆస్పత్రిలో మంగళవారం ఆయన 'ప్రజాశక్తి'తో మాట్లాడారు. మూర్ఛవ్యాధి పట్ల మూఢ నమ్మకాలను నమ్మి అపోహలు పడవద్దన్నారు. వ్యాధి గ్రస్తులు వైద్యులను సంప్రదించి వారి సలహా మేరకు సరైన మందులను వాడితే ఎలాంటి ఇబ్బందులూ ఉండవన్నారు. పద్మావతి ఆస్పత్రిలో నరాల జబ్బులకు అత్యాధునికమైన పరికరాలతో మెరుగైన వైద్యం అందుబాటులో ఉండే విధంగా వైద్య సదుపాయాలు అందిస్తున్నట్లు పేర్కొన్నారు.

తలనొప్పి, పక్షవాతము, మతిమరుపు, నరములు తిమురులు, మానసికవైకల్యం, నడుము, మెడ, కండరాల నొప్పులు, మూర్ఛవ్యాధి, వణుకువ్యాధి, నరాల బలహీనత, చిన్నపిల్లల పురిటి వ్యాధులు, స్త్రీల ప్రసూతి గర్భకోశ వ్యాధులు, పిల్లలు లేని వారికి ప్రత్యేక చికిత్స, పిరియడ్స్ ఆగిపోయిన వారికి చికిత్స, పిరియడ్‌కు సంబంధించిన వారికి ప్రత్యేక చికిత్సలు చేస్తున్నారు. అదేవిదంగా మహిళా ఆరోగ్య సమస్యలపై డాక్టర్ జి.లత ప్రత్యేక చికిత్సలు అందిస్తున్నారు. ప్రముఖ గుండె వైద్యనిపుణులు డాక్టర్ సుబ్రమణ్యంచే ప్రతి నెలా మొదటి ఆదివారం గుండె జబ్బులకు చికిత్స అందిస్తున్నామన్నారు. ప్రభుత్వ ఉద్యోగులకు రీయెంబర్స్‌మెంట్ సౌకర్యం కలదు. డాక్టర్ జి.సునీత, డాక్టర్ జి లత, డాక్టర్ టి.యం.నాగేష్ ప్రముఖ వైద్యులచే చికిత్సలు ఉంటాయన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. 0877-2231599 ఫోన్ ద్వారా సంప్రదించాలని కోరారు.





మా ప్రత్యేకతలు


- స్ట్రోక్ ఐసియు కలదు
- ఇఇజి (ఎలక్ట్రోఎన్‌ఫలోగ్రామ్)మూర్ఛ, మెదడు, నరముల జబ్బులకు, తలనొప్పి సంబంధిత మెదడు పరిక్షలు.
- ఎన్‌సిఎస్(నర్వ్ కండక్షన్ స్టడీస్)
- నరముల బలహీనత, నరములు తిమురులు మొదలగు జబ్బులు కనుగొను నరముల పరీక్షలు.
- ఎస్ఎస్ఇపి(సొమోటో,సెన్సరి ఎవోక్‌డ్ పొటెన్షియల్)
-వెన్నుపూస పరిక్షలు.
- బిఇఎఆర్(బ్రైన్ స్టీమ్ అడిలోరి ఎవోక్‌డ్ రెస్పాన్స్)తల తిరుగుడు, చిన్నపిల్లకు నరముల పరిక్షలు.
-విఇపి(విజువల్ ఎవోక్‌డ్ పొటెన్షియల్)
-కంటి చూపు నరముల పరీక్షలు.
-మొబైల్ ఎక్స్‌రే యూనిట్.
-ఫిజియోథెరఫి.
-పిల్లలు లేనివారికి ఐ.యు.ఐ. ద్వారా ప్రత్యేక చికిత్స.
-పీరియడ్స్ ఆగిపోయిన వారి సమస్యలకు ప్రత్యేక చికిత్సలు.
-స్త్రీల ప్రసూతి, గర్భకోశ వ్యాధి సమస్యలకు ప్రత్యేక చికిత్సలు.

పై జబ్బులకు అధునాతన పద్ధతులలో అత్యుత్తమ వైద్య చికిత్సలు చేయబడును
-24గంటలు అత్యవసర కేసులు చూడబడును.
-అన్ని రకములైన గర్భకోశసంబంధమైన ఆపరేషన్లు చేయబడును.
- మెదుడు ,నరముల ఆపరేషన్లు చేయబడును
-వెంటిలేటర్ సౌకర్యం కలదు.
- 2 డి ఎకో సౌకర్యం కలదు.

ఆర్థో సమస్యలను అశ్రద్ధ చేయొద్దు

ప్రజాశక్తి-తిరుపతి సిటి

ఆర్థో సమస్యలపై అశ్రద్ధ చేయవద్దని, సమస్య వచ్చిన వెంటనే వైద్యులను సంప్రదించాలని ప్రముఖ కీళ్ళ,, ఎముకల వ్యాధి నిపుణులు డాక్టరు ఎన్.పూర్ణచంద్రరావు తెలిపారు. స్థానిక రెడ్డి అండ్ రెడ్డి కాలనీలోని ఆర్థోపెడిక్ ఆసుపత్రిలో ఆయన 'ప్రజాశక్తి'తో మాట్లాడుతూ ఇప్పటి వరకు తనను కలిసిన వృద్ధులలో కీళ్ల నొప్పులు అధికంగా ఉన్నాయన్నారు. వంద సంవత్సరాలు పని చేయడానికి డిజైన్ చేసిన మన కీళ్లు ప్రస్తుతం 50 సంవత్సరాలకే అరిగిపోతున్నాయన్నారు. వయసుతో పాటు మార్పులు రావడం సహజమైనప్పటికి కీళ్లు ఊహించినదాని కంటే ఎక్కువగానే పాడవుతున్నాయన్నారు. ఆస్టియో అర్థరైటిస్ వృద్ధులకే పరిమితం కాదని, కీళ్ల ఆరోగ్యం క్షిణతపైనే ఈ వ్యాధి వచ్చే అవకాశం ఉందని అన్నారు. దేశంలో ప్రతి ముగ్గురులోనూ ఒకరు అర్థరైటిస్ సమస్యతో బాధపడుతున్నారు. అస్టియా అర్థరైటిస్ రావడానికి ప్రధానంగా మారిపోయిన జీవనశైలే కారణమన్నారు. దీనికి తోడు కీళ్లు మోయలేనంతగా బరువు పెరగడం మరో కారణమని పేర్కొన్నారు. గతంలో కీళ్లకు గాయాలై ఉంటే తర్వాత దశలో ఈ వ్యాధి వచ్చే అవకాశం మెండుగా ఉన్నాయన్నారు. ఆటలు శారీర ఆరోగ్యానికి అవసరమైనా ఒక స్థాయికి మించి ఆడడం వల్ల కీళ్లు అరిగిపోతాయన్నారు. ఆటగాళ్లకు నొప్పి ఎక్కువయ్యాక ఆటలను ఆపేస్తారని తర్వాత బరువు పెరిగిపోతున్నారు. నొప్పి తీవ్రరూపం దాల్చగానే వైద్యులను సంప్రదించాలన్నారు. ఆస్టియో అర్థరైటిస్ సమస్య పురుషుల్లో కంటే స్త్రీలలో ఎక్కువగా వస్తుందన్నారు. తుంటి కంటే మోకాళ్లకు ఆస్టియో అర్థరైటిస్ సమస్యలు ఎక్కువుగా ఉంటుందన్నారు. అర్థరైటీస్ సమస్య ఎక్కువగా వృద్ధాప్యంలో వస్తుందని చాలా మంది భావిస్తున్నారని, ప్రస్తుత పరిస్థితిల్లో 45 నుంచి 55 ఏళ్ల వయస్సు ఉన్న వారిలో ఎక్కువగా ఈ సమస్య కనబడుతుందన్నారు. తమ ఆస్పత్రిలో జాయింట్ రీప్లేస్‌మెంట్ ఆధునిక పద్దతుల్లో సాంకేతిక పరిజ్ఞానంతో అమర్చుతామన్నారు. తప్పనిసరి పరిస్థితిలో పేషెంట్‌లోని వ్యాధి తీవ్రతను బట్టి మాత్రమే తమ హాస్పటల్‌లో శస్త్ర చికిత్సలు నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు. పేద మధ్య తరగతి ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా చికిత్సలు అందిస్తున్నామన్నారు. వివరాలకు 8886686999, 8886685999 ఫోను నెంబర్లను సంప్రదించాలని కోరారు.



డాక్టరు ఎన్.పూర్ణచంద్రరావు

ప్రత్యేకతలు...

- ఫ్రాక్చర్ క్లినిక్ (ఆర్థోపెటిక్ ట్రామెలాజి).
- విరిగిన ఎముకలకు సి-ఆర్మం సహాయంతో శస్త్ర చికిత్సలు.
- అతకని ఎముకలకు రష్యన్, ఇటలీ పద్ధతి ద్వారా శస్త్రచికిత్సలు.
-విరిగిన ఎముకలకు ఆపరేషన్ లేకండా సరికొత్త కాస్టింగ్ మెటీరియల్, పంక్షనల్ బేసిస్ ద్వారా చికిత్సలు.
- కీళ్ల మార్పిడి శస్త్ర చికిత్సలు(టోటల్ జాయింట్ రీప్లేస్‌మెంట్)
- అరిగిన కీళ్లకు స్టేట్ ఆఫ్ ద ఆర్ట్ టెక్నాలజీ ద్వారా మోకాలు, తుంటి, భుజముల కీళ్ల మార్పిడితో శస్త్ర చికిత్సలు.
- యుక్తవయసులో అరిగిన కీళ్లకు బిహెచ్ఆర్ శస్త్ర చికిత్స.
- వెన్నుముక శస్త్ర చికిత్సలు, - ఆర్థోస్కోపి
- సయాటికా, డిస్క్‌ప్రొలాప్స్‌లకు ఆపరేషన్ లేకుండా(ఫిజికల్ అండ్ ఎక్సైర్‌సైజ్ థెరఫీ), ఆపరేషన్ ద్వారా చికిత్స.
-కెమెరా సహాయంతో కీళ్ల సమస్యలను తెలుసుకొని శస్త్ర చికిత్సలు.
- పిడియోట్రిక్ అర్థోఫెడిక్స్
- చిన్న పిల్లల్లో అంగవైకల్యమునకు (వంకర కాళ్ల పోలియో సిరిబ్రల్ పాలసి) శస్త్ర చికిత్స.
-లింబ్‌లెంగ్ థీనింగ్ సర్జరీలు.
-ఎక్స్‌రే(హైఫ్రీక్వెన్సీ 300ఎంఎ) సౌకర్యం.
-ఫిజియోథెరపి, క్లినికల్ ల్యాబ్ సౌకర్యం.
-ఫార్మసి, 24 గంటలు యాక్సిడెంట్ వంటి అత్యవసర కేసులను చూడబడును.
-అంబులెన్స్ సౌకర్యం కలదు.

మీ 'హృదయం'.. 'వెంకటరమణ'లో భద్రం

ప్రజాశక్తి - తిరుపతి సిటి

మీ హృదయం 'వెంకటరమణ'లో భద్రంగా ఉంటుందని, గుండెపోటును ముందస్తు జాగ్రత్తలతో నివారించవచ్చని ప్రముఖ గుండె వైద్య నిపుణులు సి.వెంకటరమణ పేర్కొన్నారు. స్థానిక కెకె లేఔట్‌లోని హాస్పిటల్‌లో ఆయన 'ప్రజాశక్తి'తో మాట్లాడారు. గుండె జబ్బులకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, సలహాలు, సూచనలను ఆయన క్లుప్తంగా వివరించారు. ఆయన మాటల్లోనే.. గుండె మన శరీరంలోని కణాలన్నింటికీ రక్తాన్ని పంపింగ్ చేస్తుంది. రక్తం ద్వారా ఆక్సిజన్, ఇతర పోషకాలు సరఫరా అవుతుంటాయి. నిరంతరం పనిచేసే గుండెకు అనేక వ్యాధులు వచ్చే అవకాశం ఉంది. గుండె కవాటాలు, గుండెలోని కరెంటు వ్యవస్థ, పెరికార్డియం (గుండెపై ఉండే పొర), కరోనరీ రక్తనాళాలు (గుండెకు రక్తాన్ని అందించే రక్తనాళాలు), ఇలా గుండె కండరాలకు రక్తం సరఫరా ఆగిపోవడాన్నే గుండెపోటు (హార్ట్ ఎటాక్) అంటారు. గుండెకు సంబంధించిన సంపూర్ణ పరీక్షలు చేయించిన తరువాత డాక్టరు సలహా మేరకు నడుచుకుంటే ఏ సమస్యా ఉండదు. గుండెపోటు లక్షణాలు ఛాతి మధ్యలో అసౌకర్యంతో కూడిన ఒత్తిడి, బరువు ఉన్నట్లు, మెలిపెట్టినట్లు నొప్పి ఉండవచ్చు. ఇలా కొన్ని నిమిషాలపాటే ఉంటుంది. ఛాతీ నొప్పి, వీపునొప్పి, కడుపుపై భాగంలో నొప్పి, లోపలవైపు నొప్పి, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది, తలతిరగడంతో పాటు చెమటలు పట్టడం లాంటి లక్షణాలుంటే గుండెపోటుకు దారితీస్తుంది. ఈ లక్షణాలున్న వ్యక్తి వెంటనే దగ్గర్లో ఉన్న హృద్రోగ నిపుణులను సంప్రదించి చికిత్స పొందాలి. తప్పకుండా మందులు వాడడం, రక్తంలో కొలెస్ట్రాల్ శాతం తగ్గించుకోవడం, రోజూ వ్యాయామం చేయడం మొదలైనవి పాటించాలి. గుండెపోటు విషయంలో ఆలస్యం చేయరాదు. గుండెపోటు లక్షణాలు కనిపించిన వెంటనే సమీపంలోని గుండె జబ్బుల డాక్టరును సంప్రదించి తగిన వైద్యం చేయించాలి.



ప్రముఖ గుండె వైద్య నిపుణులు సి.వెంకటరమణ, డాక్టర్ ఆర్.నిరుపమ



ఉచిత వైద్య శిబిరాలు

వెంకటరమణ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ఆధ్వర్యంలో గుండెజబ్బులపై ఎప్పటికప్పుడు పల్లెల్లో ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించి సేవలందిస్తున్నాం. సెప్టెంబర్ 25న వరల్డ్ హార్ట్‌డే సందర్భంగా ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించడం...ఉచితంగా మందులు పంపిణీ చేయడం... బిపి, షుగర్, ఇసిజి టెస్టులు ఉచితంగా నిర్వహిస్తున్నాం. ఆస్పత్రి అధినేత డాక్టర్ ఆర్.నిరుపమచే స్త్రీలకు సంబంధించిన వ్యాధులకు ప్రత్యేక చికిత్సలు చేస్తున్నాం. పూర్తి వివరాలకు 0877-2258183 ఫోన్ నెంబరును సంప్రదించాలని కోరారు.

ఆస్పత్రి ప్రత్యేకతలు

- సంపూర్ణ గుండె చికిత్స, ఇసిజి
- 2డి ఇకో అండ్ కలర్ డాప్లర్ పీడియాట్రిక్ (చిన్నపిల్లలు) గుండె స్కానింగు
- టి.ఎం.టి హోల్టర్
- ట్రాప్ట్ టి అండర్ 1, వెంటిలేటర్ సదుపాయం
- 24 గంటలు ఇంటెన్సివ్ కేర్ సదుపాయం
- 24 గంటలు ఎమర్జెన్సీ
- ఎపి ఎస్ పిడిసిఎల్ గవర్నమెంటు ఉద్యోగులకు రీయింబర్స్‌మెంటు సౌకర్యం
- గవర్నమెంటు అప్రూవ్డ్ ఫ్యామిలీ ప్లానింగ్ సెంటర్



ముఖ్యమంత్రికి పుష్పగుచ్ఛం అందిస్తున్న మహిళా వర్సిటీ విసి భారతి

సీఎంను కలిసిన మహిళా వర్సిటీ ఉపకులపతి

ప్రజాశక్తి - క్యాంపస్ : కుప్పం పర్యటనకు విచ్చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని మహిళా వర్సిటీ వైస్ ఛాన్సలర్ డి భారతి కుప్పంలో మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం సమర్పించారు. ఈ సందర్భంగా మహిళ వర్సిటీ వైస్ ఛాన్సలర్ డి.భారతి రాష్ట్ర ముఖ్యమంత్రికి మహిళా యూనివర్సిటీ గురించి చేసిన అభివృద్ధి పనుల గురించి తెలిపారు.

'సింసా'తో మహిళా వర్సిటీ అవగాహన ఒప్పందం

ప్రజాశక్తి - క్యాంపస్ : సౌత్ ఈస్ట్ ఏషియన్ మీడియా స్టడీస్ అసోసియేషన్ తో శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం కమ్యూనికేషన్ అండ్ మీడియా స్టడీస్ కు సంబంధించిన అకడమిక్ కార్యక్రమాలపై సహకరించడానికి మంగళవారం విసి చాంబర్లో అవగాహన ఒప్పందం చేసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సౌత్ ఈస్ట్ ఏషియన్ మీడియా స్టడీస్ అసోసియేషన్, ఆగ్నేయాసియా ప్రాంతంలోని మాస్ మీడియాపై అధ్యయనం, పరిశోధనకు చురుకుగా కట్టుబడి ఉన్న విద్యావేత్తలు, పరిశోధకులు, మీడియా అభ్యాసకులు, సంస్థల అంతర్జాతీయ వర్చువల్ కమ్యూనిటీ. సింసాలో బ్రూనై దారుస్సలాం, కంబోడియా, ఇండోనేషియా, లావో, మలేషియా, మయన్మార్, ఫిలిప్పీన్స్, సింగపూర్, థాయిలాండ్, తైమూర్ లెస్టే, వియత్నాం ఉన్నాయి. సింసా అనేది 2017లో స్థాపించబడిన వర్చువల్ సంస్థ, 14 విశ్వవిద్యాలయాలు, సంస్థలతో భాగస్వామ్యాన్ని ఏర్పాటు చేసింది. ఇందులో దాదాపు 700 మంది సభ్యులు ఉన్నారు. వీరు ఆగ్నేయాసియా అంతటా మీడియా విద్వాంసులు. సింసాకి ఓపెన్ యాక్సెస్ జర్నల్ వుంది. ఈ ఎంఓయూ సహకార పరిశోధన ప్రాజెక్ట్‌లు, జాయింట్ పబ్లికేషన్స్, కాన్ఫరెన్స్‌లు మొదలైన వాటిపై పని చేయడానికి వీలు కల్పిస్తుంది. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎన్.రజని, డీన్ ప్రొఫెసర్ పి.విజయలక్ష్మి, సెంటర్ ఫర్ ఇంటర్నేషనల్ రిలేషన్స్ అసోసియేట్ డీన్ ప్రొఫెసర్ ఆర్ ఉష, ఎస్‌పిఎంవివి పాల్గొన్నారు.

ఉదయ భాస్కర్‌కు డాక్టరేట్



ప్రజాశక్తి - క్యాంపస్ : ఎస్వియూ ఆర్ట్స్ కళాశాల పెర్ఫార్మింగ్ ఆర్ట్స్ విభాగం పరిశోధక విద్యార్థి జె. ఉదయ భాస్కర్ కు డాక్టరేట్ ప్రదానం చేసినట్లు వర్సిటీ పరీక్షల నియంత్రణ అధికారి దామ్లా నాయక్ ఒక ప్రకటనలో తెలిపారు. పెర్ఫార్మింగ్ ఆర్ట్స్ విభాగం విభాగం ఆచార్యులు డాక్టర్ బి ప్రేమలత మార్గదర్శకత్వములో "మ్యూజిక్ యాజ్ ఏ క్యాటలిస్ట్ ఇన్ ఎన్రిచింగ్ సెలెక్ట్ గ్రూపు ఆఫ్ పీపుల్" అను అంశంపై పరిశోధన గ్రంథాన్ని వర్సిటీకి సమర్పించినట్లు వివరించారు. ఉదయ భాస్కర్ కి డాక్టరేట్ రావడం పట్ల పలువురు ఆచార్యులు, పరిశోధకులు. బంధుమిత్రులు శుభాకాంక్షలు తెలిపారు.

మా స్థలం ఆక్రమణ అన్యాయం: గోపి కృష్ణారెడ్డి

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం):

తిరుపతి నగర పరిధిలోని తిరుమల బైపాస్ రోడ్డును అనుకుని దశాబ్దాల కాలం పాటు తమ అనుభవంలో వున్న స్థలంలో జీవనం సాగిస్తున్నామని, బైపాస్ రోడ్డుకు స్థలాన్ని కోల్పోయిన వెంకట సుబ్బమ్మ ఇప్పుడు తమ స్థలాన్ని తమదంటూ వాదించడం సరికాదని రాజేశ్వరి కుమారుడు గోపికృష్ణారెడ్డి వాపోయారు. మంగళవారం తిరుపతి ప్రెస్ క్లబ్ లో విలేకరులతో మాట్లాడుతూ తమకు చంద్రగిరి తహశీల్దారు ఇచ్చిన రెండు సెంట్లు పట్టా భూమిలో నివాసం ఉంటున్నామన్నారు. తమ స్థలాన్ని వారి స్థలంగా సృష్టించి మూడు దశాబ్దాలుగా కోర్టులో మగ్గుతూ చివరికి తమ స్థలంలోనే వెంకటసుబ్బమ్మ ఫ్యామిలీ ఇల్లు నిర్మించుకుంటోందని ఆవేదన వ్యక్తం చేశారు. రెవెన్యూ, పోలీస్ అధికారులు వెంకటసుబ్బమ్మ నిర్మిస్తున్న కట్టడాలను అడ్డగించాలని ప్రయత్నం అధికారులు చేసిన వారి దౌర్జన్యానికి వెనకడుగు వేయాల్సిన పరిస్థితులు నెలకొన్నాయన్నారు. స్థల నిర్ధారణకు సర్వే చేయాలని ప్రయత్నం చేసిన వారు అడ్డగించడం విడ్డూరంగా ఉందన్నారు. సర్వే చేస్తే వెంకట సుబ్బమ్మ ఫ్లాటు అసలు విషయం బయటకు వస్తుందని స్పష్టం చేశారు.

భక్తులను పట్టించుకోండి..



ప్రజాశక్తి-శ్రీకాళహస్తి:శ్రీకాళహస్తీశ్వరాలయాధికారులు భక్తుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిసున్నారని భక్తుల వల్ల ఆలయానికి సంవత్సరానికి ఏటా రూ.130 కోట్లకు పైగా ఆదాయం వస్తున్నా ఏ మాత్రం వసతులు కల్పించడం లేదు. భద్రత గురించి జాగ్రత్తలు తీసుకోవడం లేదు. ఈవో కార్యాలయానికి పక్కనే ఉన్న నాలుగో నెంబర్ గేటు వద్ద భక్తులు ఎన్నో అవస్థలు పడుతున్నారు. స్వామి అమ్మవార్ల దర్శనం కోసం వెళుతున్నప్పుడు, దర్శనం చేసుకుని తిరిగి వెళ్లే సందర్భంగా భక్తులు భయాందోళనకు గురవుతున్నారు. ఎస్‌పిఎఫ్ సిబ్బంది, హోం గార్డులు, ప్రైవేటు సెక్యూరిటీ సిబ్బంది ఉన్నా ఏ మాత్రం జాగ్రత్తలు తీసుకోవడం లేదు. ప్రముఖుల పేరుతో కార్లు, ద్విచక్ర వాహనాలు ఈవో కార్యాలయం వద్దకు వస్తున్నాయి. వాటిని సిబ్బంది నివారించలేకపోతున్నారు. దీంతో భక్తులు అవస్థలు పడుతున్నారు. ప్రమాదాలకు గురవుతున్నారు. అంతే కాకుండా రోడ్డుకు మధ్యలో పూల కుండీలు ఉండడంతో మరిన్ని ఇబ్బందులు తప్పడం లేదు. ప్రముఖులు వచ్చిన సందర్భంగా పోలీసులు నానా హడావుడి చేసి దుకాణాల వారిని హద్దుల్లో ఉంచడం సంతోషమే. సన్నిధి వీధి, ప్రధాన 4 వీధుల్లో కూడా పోలీసులు దృష్టి సారించి ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా చేయాల్సిన బాధ్యత వుంది. దేవస్థానంలో అవసరానికి మించి భద్రతా సిబ్బంది ఉన్నారు. వారు సక్ర మం గా విధులు నిర్వహిస్తే భక్తులకు ఎటువంటి ఇబ్బంది లుండవు. ప్రధాన వీధుల్లో గంటల తరబడి వాహనాలు నిలిచి పోతున్నాయి. సన్నిధి వీధిలో ప్రతిరోజూ వాహనాల రాకపోకలకు ఇబ్బంది ఏర్పడుతోంది. పోలీస్ అధికారులు దీనిపై దృష్టి సారించాల్సిన అవసరం వుంది.

ఏపీఆర్‌సెట్ 2024 ఇంటర్వ్యూలు ప్రారంభం

- పర్యవేక్షించిన కన్వీనర్ ప్రొఫెసర్ దేవప్రసాదరాజు

ప్రజాశక్తి - క్యాంపస్ : రాష్ట్రంలోని యూనివర్సిటీల్లో పిహెచ్‌డీ ప్రవేశానికి చేపట్టిన ఏపీ ఆర్ సెట్ – 2024 ఇంటర్వ్యూల ప్రక్రియ ఎస్ వి యూనివర్సిటీలో ప్రారంభమైంది. ఈ నెల 25 నుంచి 28 వ తేదీ దాకా ఈ కౌన్సెలింగ్ ప్రక్రియ సాగనుంది. ఇందులో భాగంగా కెమిస్ట్రీ, ఫిజిక్స్, ఎడ్యుకేషన్, అడల్ట్ ఎడ్యుకేషన్, ఉర్దూ, సంస్కృతం, హిందీ, ఇంటర్నేషనల్ ఏరియా స్టడీస్, జువాలజీ సబ్జెక్టులకు ఆయా విభాగాల్లోనే ఇంటర్వ్యూలు నిర్వహించనున్నారు. ఈ ఇంటర్వ్యూల ప్రక్రియను ఏపీ ఆర్ సెట్ – 2024 కన్వీనర్ ప్రొఫెసర్ బి. దేవప్రసాదరాజు, కో– కన్వీనర్ ప్రొఫెసర్ హేమ పర్యవేక్షించారు. రాష్ట్ర వ్యాప్తంగా ఎంపిక చేసిన 12 యూనివర్సిటీల్లో ఇంటర్వ్యూల ప్రక్రియ ప్రశాంతంగా సాగుతోందని ఆయన చెప్పారు. విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేసినట్టు ప్రొఫెసర్ దేవప్రసాదరాజు తెలిపారు. ఇంటర్వ్యూలు పూర్తయిన విద్యార్థులకు త్వరలోనే ర్యాంకులు కేటాయిస్తామని చెప్పారు. తదనంతరం చేపడతామని ప్రొఫెసర్ దేవప్రసాదరాజు వెల్లడించారు.

శ్రీసిటీని సందర్శించిన జపాన్ కాన్సుల్ జనరల్

పెట్టుబడి అవకాశాలు, వ్యాపార ప్రయోజనాలపై ఆరా



శ్రీ సిటీని సందర్శించిన జపాన్ బృందం

ప్రజాశక్తి - సత్యవేడు: చెన్నైలోని జపాన్ కాన్సుల్ జనరల్ గా ఇటీవల నూతన బాధ్యతలు చేపట్టిన తకాహషి మునియో మంగళవారం శ్రీసిటీని సందర్శించారు. శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి ఆయనకు సాదర స్వాగతం పలికారు. శ్రీసిటీలో పెట్టుబడుల అవకాశాలు, వ్యాపార ప్రయోజ నాల గురించి ఈ సందర్భంగా రవీంద్ర సన్నారెడ్డి ఆయనకు వివరించారు. దేశంలో రెండవ అతిపెద్ద జపనీస్ ఇండస్ట్రియల్ టౌన్‌షిప్ శ్రీసిటీగా పేర్కొన్న ఆయన, ఆటోమొబైల్, ఇంజినీరింగ్, లాజిస్టిక్ వంటి వివిధ రంగాలలో ఖ్యాతి గడించిన 30 పైగా జపనీస్ పరిశ్రమలు ఇక్కడ కొలువు తీరాయన్నారు. ఈ పరిశ్రమలన్నింటిలో కలిపి రూ. 16,000 కోట్ల పెట్టుబడులు, సుమారు 20 వేల మందికి ఉపాధి అవకాశాలు వచ్చాయని చెప్పారు. జపాన్ దేశ పరిశ్రమల కోసం ప్రత్యేకంగా ఒక ఎన్క్లేవ్ అభివృద్ధి చేశామన్నారు. కాన్సుల్ జనరల్ సందర్శన శ్రీసిటీకి చాలా ముఖ్యమైనదన్న ఆయన, దీని ఫలితంగా మరిన్ని జపాన్ కంపెనీలు ఇక్కడకు తరలివస్తాయన్న ఆశాభావం వ్యక్తం చేశారు. శ్రీసిటీలోని మౌలిక వసతుల పట్ల కాన్సుల్ జనరల్ సంతృప్తి వ్యక్తం చేసింది.

రోడ్డు మలుపును పరిశీలించిన అధికారులు

ప్రజాశక్తి - సత్యవేడు: సత్యవేడు పట్టణం నేతాజీ రోడ్డు ప్రధాన మార్గంలో మండపం వద్ద రోడ్డు మలుపును మండల అధికారులు పరిశీలించారు. మంగళవారం ఎంపీడీవో చంద్రశేఖర్, సీనియర్ అసిస్టెంట్ శివయ్య, పంచాయతీ సెక్రటరీ రవిమునికుమార్, ఆర్అండ్‌బి ఏఈ ఇజ్రాయిల్ తదితరులు నేతాజీ రోడ్డు మలుపును పరిశీలించారు. కాగా దశాబ్దం క్రితం డబుల్ రోడ్డు నిర్మాణంలో భాగంగా రాష్ట్ర హైవే అధికారులు ఇక్కడ సిమెంట్ రోడ్డును నిర్మించారు. అయితే రోడ్డు నిర్మాణం పూర్తయిన తర్వాత మలుపు వద్ద రోడ్డుకు ఇరువైపుల పిట్ట గోడలను నిర్మించకుండా సంబంధిత గుత్తేదారుడు చేతులెత్తేశారు. ఈ నేపథ్యంలో వైయస్సార్ విగ్రహం మలుపు వద్ద సైడ్ పిట్టగోడలు లేకపోవడం, డ్రైనేజీలు ఉండటంతో ఎదురెదురుగా వచ్చే వాహనాలు ముందుకు వెళ్లాలంటే వీలుకాని పరిస్థితి ఏర్పడింది. దీంతో పాటు ద్విచక్ర వాహనదారులు కూడా పలుమార్లు డ్రైనేజీ కాలువలో పడి గాయాలు పాలైన సంఘటన అనేకం ఉన్నాయి.దీనిపై పలుమార్లు పత్రికల్లో ప్రత్యేక కథనాలు రావడంతో ఉన్నతాధికారులు ఎట్టకేలకు స్పందించారు. ఈ నేపథ్యంలో ఇక్కడ రోడ్డుకి ఇరువైపులా పిట్ట గోడలను నిర్మించి ప్రమాదాన్ని నివారించడానికి ప్రతిపాదనను సిద్ధం చేస్తున్నట్టు ఈ సందర్భంగా ఎంపీడీవో చంద్రశేఖర్ పేర్కొన్నారు. నిధులు మంజూరు కాగానే రోడ్డుకు ఇరువైపులా పిట్టగోడలను నిర్మిస్తామన్నారు.రోడ్డు మలుపు వద్ద పిట్టగోడల నిర్మాణానికి సంబంధించి ఆర్అండ్బి ఎఈ ఇజ్రాయిల్ కొలతలను గుర్తించారు.

ఇసుక ట్రాక్టరు పట్టివేత

ప్రజాశక్తి- బుచ్చినాయుడుకండ్రిగ: మండలంలోని కాటూ రు గ్రామం వద్ద కాళంగి నది నుండి ఇసుకను ఆక్రమంగా తరలిస్తున్న ఇసుక ట్రాక్టరును మంగళవారం ఎస్ఐ వెంకటనరసింహం పట్టుకున్నారు. ఇసుకను ఎలాంటి పర్మిషన్ లేకుండా తరలించటం చట్టరీత్యా నేరమన్నారు. ఇసుకను ఆక్రమంగా తరలించకూడదని పలుమార్లు హెచ్చరించినా ట్రాక్టర్ల యాజమానులు తరలిస్తున్నారని తెలిపారు. ఇసుకను అక్రమంగా తరలించే ట్రాక్టర్ యజమానులపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. గతంలో కూడా ఎన్నోసార్లు ట్రాక్టర్ యజమానులకు హెచ్చరించినా వారి యథా తథంగా ఇసుకను తరలిస్తున్నారని ఇకపై అక్రమంగా ఇసుకను తరలిస్తే ట్రాక్టరును కోర్టుకు అప్పగిస్తామని, జరిమానా చెల్లించ విడిపించుకోవాల్సి ఉంటుందని తెలిపారు.

రోడ్డు ప్రమాదం.. ఇద్దరికి తీవ్ర గాయాలు

ప్రజాశక్తి -దొరవారిసత్రం: దొరవారి సత్రం మండల పరిధిలోని చెన్నై కలకత్తా జాతీయ రహదారి సమీపంలో ఉన్న కుప్పారెడ్డి పాలెం దాబా వద్ద మంగళవారం చోటుచేసుకున్న రోడ్డు ప్రమాదంలో ద్విచక్ర వాహనంపై ప్రయాణిస్తున్న తండ్రి, కుమారులు తీవ్ర గాయాల పాలయ్యారు. వాకాడు గ్రామానికి చెందిన పుచ్చలపల్లి కిరణ్ (30) అతని కుమారుడు సందీప్(6)లు ఉగ్గుమూడి గ్రామానికి రాంగ్ రూట్లో బయలుదేరి వెళుతూ నెల్లూరు వైపు వెళుతున్న కారును ఢీకొట్టాడు. ఈ ప్రమాద సంఘటనలో కిరణ్ తీవ్ర గాయాలతో పాటు ఎడమ కాలు ప్రధాన ఎముక విరిగింది. కుమారుడు సందీప్ స్వల్ప గాయాలతో ప్రాణాపాయ స్థితి నుంచి బయటపడ్డాడు.ఈ ప్రమాద సంఘటన స్థానికులు 108 వాహనానికి సమాచారం ఇవ్వడంతో ఈఎంటిసాల్మన్ రాజు, పైలట్ వెంకటేశ్వరరావు ప్రమాదానికి గురైన వారిని చికిత్స నిమిత్తం నాయుడుపేట సామాజిక వైద్యశాలకు తరలించారు. అక్కడ కిరణ్ కు సరియైన వైద్య సదుపాయం అందించే పరిస్థితి లేకపోవడంతో అతనిని నెల్లూరు జిహెచ్ కు తరలించారు. ఈ ప్రమాద సంఘటనపై దొరవారిసత్రం ఎస్ఐ తిరుమలరావు కేసు దర్యాప్తు చేస్తున్నారు.ప్రమాద సంఘటనపై వారి బంధువులకు సమాచారం అందించారు.

డయేరియా నిర్మూలనపై అవగాహన



ప్రజాశక్తి-బుచ్చినాయుడు కండ్రిగ: జూలై 1వ తేదీ నుండి ఆగస్టు వరకు నిర్వహించనున్న 'స్టాప్ డయేరియా'ను విజయవంతం చేయడానికి ఎంపీడీవో త్రివిక్రమరావు ఆధ్వర్యంలో వైద్యాధికారి మాధవిలత ఆర్‌డబ్ల్యూఎస్, ఏఎన్ఎంలు, పంచాయతీ సెక్రటరీలు, ఆశలకు మంగళవారం అవగాహన కల్పించారు. డయేరియా ఆహార కలుషితం వల్ల వస్తుందని, తాగు నీటిని, ఓవర్ హెడ్ ట్యాంకులను 15 రోజులకు ఒకసారి శుభ్రం చేయడం, నిరంతరం క్లోరినేషన్ చేయడం, తాగునీటి సరఫరా పైపులను లీకేజీ లేకుండా చూసుకోవడం, ట్యాంకులు, కుళాయిల వద్ద నీరు నిల్వలేకుండా కలుషితం కాకుండా చూడాలన్నారు. తగిన జాగ్రత్తలు పాటిస్తే డయేరియాను అరికట్టవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ దివాకర్, ఆరోగ్య అధికారి డిఎన్ వెంకటేశ్వర్లు, ఆడ్‌డబ్ల్యూఎస్ అధికారి తెలిపారు.

తిరుపతి డెస్క్: నారాయణవనం మండల కేంద్రంలో ఎంపీడీవో కార్యాలయ సిబ్బందికి డయేరియాపై మంగళవారం అవగాహన కల్పించారు. ఎంపీడీవో మాట్లాడుతూ సురక్షితమైన నీటిని తాగాలని సూచించారు. మెడికల్ ఆఫీసర్ దర్శిత్ రాజ్ మాట్లాడుతూ పూర్తిగా డయేరియాని అరికట్టవచ్చని అందుకు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఓవర్ హెడ్ ట్యాంకులను శుభ్రం చేయాలని నీటిని క్లోరినేషన్ చేసిన వాటర్ సప్లై చేయాలని, కలుషితమైన నీటిని వెంటనే గుర్తిస్తే డయేరియా రాకుండా అరికట్టవచ్చని తెలిపారు. ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లకు పలు సూచనలు ఇచ్చారు. అంతకు ముందు పంచాయతీ కార్యాలయం నుండి పురవీధుల్లో డ్రైనేజీలకు ఎక్కడైనా డ్యామేజి వున్నాయా? అని పలుచోట్ల పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ దర్శిత్‌రాజ్, ఐసిడిఎస్ సూపరువైజరు, హెల్త్ సూపరువైజరు, ఆర్‌డబ్ల్యూఎస్, ఎంఎల్‌హెచ్‌పీలు, ఎఎన్ఎంలు పాల్గొన్నారు.

దొరవారిసత్రం : ప్రజారోగ్య పరిరక్షణలో భాగంగా ఏ ఒక్కరూ అతిసార వ్యాధి బారిన పడి మరణాలు సంభవించకుండా ముందు జాగ్రత్త చర్యగా ఆరోగ్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని దొరవారి సత్రం వైద్యాధికారి చైతన్య సిబ్బందిని ఆదేశించారు. మంగళవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 'స్టాప్ డయేరియా'పై సిబ్బందికి అవగాహన కల్పించారు. ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని పక్కాగా అమలు చేసి ఏ ఒక్కరూ అతిసార బారిన పడి మరణించకుండా తగు జాగ్రత్తలు తీసుకుం టోందన్నారు. ఈ కార్యక్రమంలో సిహెచ్‌ఓ సంపూర్ణమ్మ, హెచ్ వి మైథిలి, ఎం ఎల్‌హెచ్ పిలు, ఏఎన్ఎమ్స్, హెల్త్ అసిస్టెంట్ సుధాకర్, విజయ్ కుమార్, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

పుత్తూరు టౌన్ : తాగునీటి ట్యాంకును క్లోరిన్‌తో శుభ్రం చేసి నీటి కాలుష్యం కాకుండా పట్టణంలోని ప్రజల ఆరోగ్యం దృష్టిలో ఉంచుకొని మంచినీటిని పట్టణ ప్రజలకు అందించాలని పుత్తూరు పురపాలక సంఘ కమిషనర్ కేఎల్ ఎం రెడ్డి తెలిపారు. పుత్తూరు పురపాలక సంఘం కార్యాలయంలో డి ఈ, ఏఈలు, పారిశుధ్య శాఖల సిబ్బంది, హెల్త్ సెక్రటరీలు, అమిట్ సెక్రటరీలు, తదితరులకు డయేరియా నిర్మూలకు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో మండల తహశీల్దారు శ్రీనివాస్ గౌడ, యూపిహెచ్ గోవిందపాలెం, యుపిహెచ్ డాక్టర్ రమేష్ అరేటమ్మ కాలనీ డాక్టర్, ఆశ, ఐసిడిఎస్ ప్రాజెక్టు అధికారి పద్మజ, సూపరువైజర్లు, ఆశా వర్కర్లు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

అమలు ఘనం.. ఆచరణ శూన్యం..

• అధికారుల నిర్లక్ష్యం • నీరుగారుతున్న ప్రభుత్వ లక్ష్యం

ప్రతి పేద విద్యార్థికి నాణ్యమైన విద్యను అందించాలన్న లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతోంది. బడి ఈడు పిల్లలందరూ బడిలో ఉండాలని ఆకాంక్షిస్తూ ప్రత్యేక కార్యక్రమాలకు శ్రీకారం చుట్టింది. ప్రతి పేదవిద్యార్థి పనుల్లో కాకుండా బడిలో ఉండాలని కోరుతూ 'నేను బడికి పోతా' కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. కానీ క్షేత్రస్థాయిలో ఈ కార్యక్రమం కొందరి అధికారుల నిర్లక్ష్యంతో నీరుగారుతోందన్న విమర్శలు వినిపిస్తున్నాయి.

- ప్రజాశక్తి- పూతలపట్టు

బడి ఈడు పిల్లలందరూ బడిలో ఉండాలని విద్యాసంవత్సరం మొదట్లోనే రాష్ట్రంలో కొలువైన కొత్త ప్రభుత్వం నూతన ప్రణాళికలతో ముందుకొచ్చింది. ఇందులో భాగంగా నేను బడికి పోతా కార్యక్రమాన్ని నిర్వహించింది. జూన్ 13 నుంచి జూలై 12 వరకు సచివాలయం, అంగన్వాడీ, విద్యాశాఖ అధికారులు కలిసికట్టుగా ప్రతి గ్రామంలోని ప్రతి గడపకు వెళ్లి ఆయా కుటుంబంలోని విద్యార్థుల వివరాలను సేకరించాలి. ఆరు సంవత్సరాల నుంచి 14 సంవత్సరాల లోపు గల విద్యార్థులు ఏ ఇతర కారణాల చేత అయిన బడికి పోకుండా బయట ఉంటే గుర్తించి వారి తల్లిదండ్రులతో మాట్లాడి పిల్లలను పాఠశాలల్లో చేర్పించాలని ప్రభుత్వం సూచించింది. విద్యార్థుల విద్య కోసం ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను పిల్లల తల్లిదండ్రులకు చెప్పి ప్రతి బడి ఈడు పిల్లవాడు బడిలో ఉండే విధంగా చర్యలు చేపట్టాలని ఆదేశాలు జారీ చేసింది. అమ్మఒడి, మధ్యాహ్న భోజనం, నాణ్యమైన విద్య, పాఠశాలల పనితీరు, విద్యా ప్రాముఖ్యత వంటి వాటిపై అవగాహన కల్పించి బడి మానిన విద్యార్థి తప్పనిసరిగా బడికి రావాలని సూచించింది.

ఫ్లెక్సీలకే పరిమితం..

బడి ఈడు పిల్లలందరూ బడిలో ఉండాలని ఇందుకు ప్రభుత్వం చేపడుతున్న పలు కార్యక్రమాలను వివరిస్తూ అధికారులు విద్యాశాఖ, సచివాలయాల వద్ద ప్రత్యేక ఫ్లెక్సీలను ఏర్పాటు చేశారు. కానీ కొన్నిచోట్ల అధికారులు ప్రభుత్వ ఆదేశాల మేరకు బడి ఈడు పిల్లలను గుర్తించడంలో విఫలమయ్యారని వార్తలు వినిపిస్తున్నాయి. అక్కడక్కడ అధికారుల సఖ్యత లోపం కారణంగా గ్రామాల్లో పర్యటించి బయట ఉన్న బడి ఈడు పిల్లలను గుర్తించడంలో విఫలమైనట్టు విమర్శలు వస్తున్నాయి. వచ్చే నెల 12వ తేదీ వరకు సమయం ఉన్నందున మరికొన్నిచోట్ల అధికారులు తాస్కారంగా ఉన్నట్టు తెలుస్తోంది.

ప్రత్యేక ప్రణాళికలు అవసరం..

14 సంవత్సరాల లోపు ఉన్న బడి ఈడు పిల్లలను గుర్తించడానికి అధికారులు ప్రత్యేక ప్రణాళికలు అనుసరించాల్సి ఉందని పలువురు అభిప్రాయపడుతున్నారు. ప్రస్తుతం మామిడికాయల సీజన్ కావడంతో చాలామంది కర్మాగారాల్లో పనిచేయడానికి వెళ్లిపోతున్నారు. అధికారులు కర్మాగారాలను గుర్తించి.. ప్రత్యేక చర్యలు తీసుకుంటే కొంతవరకు ఉపయోగంగా ఉంటుందని అంటున్నారు. మామిడికాయల సీజన్ అయ్యేవరకు చాలామంది పిల్లలు కర్మాగారాల్లో పనులకు ఉండిపోతున్నారు. సీజన్ అయ్యాక తిరిగి ఇంటి ముఖం పడుతున్నారు. బడి ఈడు పిల్లలను పనిలో పెట్టుకునే వారిపై కూడా ప్రత్యేక చర్యలు తీసుకుంటే మరింత ఉపయోగకరంగా ఉంటుందని అభిప్రాయపడుతున్నారు.

జ్ఞాపకాలను గుర్తుకు తెచ్చిన క్షణం

ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్



ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : 'నాన్నా..! నువ్వు పంచిన విలువలతో, నగరి ప్రజల దీవెనలతో పవిత్రమైన శాసనసభలో అడుగు పెట్టాను.. మీ ఆశయాలు నెరవేర్చడానికి శాసనసభలో అడుగు పెట్టిన నాకు ఈ ఐడెంటిటీ కార్డు ఇచ్చారు..' అని ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్ ఎమ్మెల్యేగా ప్రమాణం చేసిన తనకు జ్ఞాపకాలు గుర్తుకు వచ్చాయని, వెంటనే తండ్రి కార్డు గుర్తుకు వచ్చిందన్నారు. 'అన్న ఎన్‌టిఆర్ పిలుపుతో లెక్చరర్ పోస్టు వదిలి రాజకీయాల్లోకి వచ్చింది మొదలు, నీ తుది శ్వాస వరకు ఈ కార్డే కదా నీ చిరునామా.. నిన్ను నమ్మి ఓటు వేసిన ప్రజలు పిలిస్తే చాలు, అర్ధరాత్రి సమయంలో అయినా కుటుంబాన్ని వదిలేసి వెళ్లిపోయే వాడివి అని గుర్తు చేసుకున్నారు. అప్పుడు ఎన్నోసార్లు ఈ కార్డు నీ దగ్గర ఉండడం వల్లే ఇలా వెళ్లాలి ఏమో అనుకునేవాడిని. దీని విలువ తెలియక చిన్నప్పుడు చాలాసార్లు నీ మీద చిన్నబుచ్చుకునే వాడిని. కానీ నిన్న నా చేతులతో ఈ కార్డును అసెంబ్లీలో అందుకుంటున్నప్పుడు దీని విలువ తొలిసారి తెలిసింది. ఇది గుర్తింపు కార్డు కాదు.. కొండంత బాధ్యత అని.. నిన్ను నమ్మి ఓటేసిన ఏ ఓటరూ ఇబ్బంది పడకూడదని నీకు అనుక్షణం గుర్తు చేసింది ఈ కార్డే అని. నేడు నువ్వు మా మధ్య భౌతికంగా లేకపోయి ఉండొచ్చు. కానీ అన్న ఎన్‌టిఆర్ నీకు ఇచ్చిన రాజకీయ బాధ్యతను, చంద్రబాబు నీ మీద చూపించిన స్నేహభావాన్ని కలగలిపి ఇప్పుడు ఈ కార్డు నీ కొడుకు బాధ్యతగా మారింది.. తమ జీవితాలు బాగుపడాలని, భవిష్యత్ తరాలు ఆనందంగా ఉండాలని ఓటు వేసిన నగరి కుటుంబాన్ని కంటికి రెప్పలా కాపాడుకుంటానని, సామాన్యుడి కంట కన్నీరు రాకుండా చూసుకుంటానని నేడు నా చేతిలో ఉన్న ఈ అసెంబ్లీ గుర్తింపు కార్డు సాక్షిగా మాటిస్తున్నాను నాన్నా..!' అని నగరి ఎమ్మెల్యే గాలి భానుప్రకాష్ ఉద్వేగభరిత తన తండ్రి, మాజీ మంత్రి గాలి ముద్దుకృష్ణమ నాయుడు జ్ఞాపకాలు నెమరు వేసుకున్నారు.

నేడు వారపు సంత వేలం

ప్రజాశక్తి-సోమల: మండలంలోని పెద్ద ఉప్పరపల్లి పంచాయతీ పరిధిలోని వారపు సంత, ప్రైవేటు బస్టాండు నిర్వహణకు సంబంధించి వేలం పాట నిర్వహించనున్నట్లు సర్పంచ్ పూజారి భారతి తెలిపారు. పంచాయతీ కార్యాలయంలో బుధవారం ఉదయం 11గంటలకు వేలంపాట జరుగుతుందన్నారు. 2024-2025 ఏడాధికి సంబంధించి బహిరంగ వేలం ఎంపీడీవో, ఈఓఆర్‌డి సమక్షంలో నిర్వహించనున్నట్లు పంచాయతీ కార్యదర్శి మసూదా బేగం తెలిపారు. ఆసక్తి కలిగిన వారు వేలం పాటలలో పాల్గొనాలని కోరారు.

అందుబాటులో యూరియా

ప్రజాశక్తి-చిత్తూరుడెస్క్: నగరి మండలంలోని ఎనిమిది ఆర్బీకేల్లో యూరియా అందుబాటులో ఉందని వ్యవసాయ అ్యధికారి రాఘవేంద్ర యాదవ్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. బుగ్గ అగ్రహారంలో 4.23 టన్నులు, గుండ్రాజుకుప్పంలో 5.22టన్నులు, ఎం.కొత్తూరులో 2టన్నులు, ముడిపల్లిలో 4.5టన్నులు, నంబాకంలో 4.27టన్నులు, ఓజీ కుప్పంలో 5.44టన్నులు తెరణిలో 2.56టన్నులు, విఎన్ఆర్ పేటలో 3.19టన్నుల యూరియా అందుబాటులో ఉందని అవసరమైన రైతులు కొనుగోలు చేసుకోవచ్చన్నారు.

సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన అవసరం

ప్రజాశక్తి-సోమల: గ్రామాలలోని ప్రజలు సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కలిగి ఉండాలని ఏఎన్ఎం మదనిక తెలిపారు. మంగళవారం ఆమె ఇరికిపెంట లో పంచాయతీ కార్యదర్శి మేనక, ఆశా కార్యకర్తల ఆధ్వర్యంలో అతిసార వ్యాధి నివారణకు సంబంధించి ప్రజలకు పలు సూచనలు చేశారు. పరిసరాల పరిశుభ్రత వ్యక్తిగత పరిశుభ్రత పాటించి రోగాల బారిన పడకుండా జాగ్రత్త వహించాలని సూచించారు.

సీఎంని కలిసిన రైతు సంఘం నేత



ప్రజాశక్తి-వెదురుకుప్పం, కార్వేటినగరం: సీఎం చంద్రబాబు కుప్పం పర్యటనలో భాగంగా మంగళ వారం కుప్పం లో కార్వేటినగరం మండలానికి చెందిన రైతు సంఘం జిల్లా అధ్యక్షులు నాగేశ్వరరాజు మర్యాదపూర్వకంగా కలిశారు. పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. జిల్లాలో రైతు సమస్యలను సీఎం దృష్టికి తీసుకెళ్లినట్లు ఆయన తెలిపారు.

బిందు సేద్యం.. అధిక ప్రయోజనాలు

• రైతులు సద్వినియోగం చేసుకోవాలి • ఎంఐఏవో సతీష్

ప్రజాశక్తి-గంగాధర నెల్లూరు: బిందు సేద్యం ద్వారా రైతులకు అధిక ప్రయోజనాలు కలుగుతాయని ఎంఐఏవో సతీష్ తెలిపారు. తక్కువ నీటితో ఎక్కువ విస్తీర్ణంలో పంటలు పండించుకోవచ్చునని పేర్కొన్నారు. జీడీ నెల్లూరు మండలం పాపిరెడ్డిపల్లి పంచాయతీ పెడకంటిపల్లిలో రైతులకు బిందు సేద్యంపై అవగాహన కల్పించారు. రైతు జయలక్ష్మి పొలంలో అమర్చిన పరికరాన్ని చూపించి దాని పనితీరును ఇరుగుపొరుగు రైతులకు వివరించారు. తద్వారా కలిగే ప్రయోజనాలను వివరించారు. డ్రిప్ ఇరిగేషన్ ద్వారా రైతులు పైపుల వద్ద కీస్ ఫిల్టర్, హైడ్రోసైక్లోన్ ఫిల్టర్లను శుభ్రంగా ఉంచుకోవాలని, అలాగే నీరు డ్రిప్ ద్వారా పంపే సమయంలో 1.5 నుంచి 2 పాయింట్ల మధ్య ప్రెజర్ ఉండేలా చూడాలన్నారు. నీటిలో కరిగే ఎరువులను ప్రెజర్ 1.5 పాయింట్ల మధ్యలో ఉంచాలన్నారు. కొంతమంది



రైతులకు అవగాహన కల్పిస్తున్న ఎంఐఏవో సతీష్

రైతులు లేవనెత్తిన సమస్యలకు డ్రిప్పు వినియోగంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను పరిష్కరించి రైతులకు వివరంగా తెలిపారు. సబ్సిడీతో డ్రిప్ కావలసిన వారికి త్వరలోనే ప్రభుత్వం నిర్దేశించిన ఉత్తర్వుల మేరకు అందజేయడం జరుగుతుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో అగ్రికల్చర్ అసిస్టెంట్ చక్రవర్తి, ప్రొటెక్ కంపెనీ ప్రతినిధి చిన్నదొరై, రైతులు పాల్గొన్నారు.

డయేరియా వ్యాప్తిని అరికట్టడమే లక్ష్యం



సమావేశంలో మాట్లాడుతున్న డాక్టర్ దుర్గాదేవి

ప్రజాశక్తి-గంగాధర నెల్లూరు: డయేరియా వ్యాప్తిని అరికట్టడమే లక్ష్యంగా చర్యలు చేపడుతున్నట్లు మండల వైద్యాధికారి డాక్టర్ దుర్గాదేవి అన్నారు. మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో మంగళవారం వైద్య సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. జూలై 1వ తేదీ నుంచి ఆగస్టు 31వరకు 'స్టాప్ డయేరియా' అనే కార్యక్రమం ద్వారా ప్రజలలో అవగాహన నిర్వహించాలన్నారు. ఎక్కడైనా డయేరియా పేషెంట్లు ఉంటే ఓఆర్ఎస్ ద్రావణం, నిర్దేశించిన మోతాదులో 14రోజులు జింక్ మాత్రలు సరఫరా చేయాలన్నారు. పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని, డయేరియా వ్యాప్తిని అరికట్టాలని ఆమె సూచించారు. కార్యక్రమంలో ఎంపీడీవో భాస్కర్, గంగాధర నెల్లూరు పిహెచ్సి డాక్టర్ దుర్గాదేవి, డాక్టర్ లిఖిత, ఈవోపీఆర్డి రాఘవేంద్ర రాజు, సిహెచ్ఓ శ్రీనివాసులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

పశువుల్లో గర్భకోశ వ్యాధులపై అవగాహన

• ప్రాంతీయ పశు వైద్య అధికారి షేక్ ఆసిఫ్

ప్రజాశక్తి-చిత్తూరు డెస్క్: పశువులలో వచ్చే గర్భకోశ వ్యాధులపై పాడి రైతులు అవగాహన కలిగి ఉండాలని సహాయ సంచాలకులు వైద్యులు షేక్ అసిఫ్ అన్నారు. మంగళవారం బంగారుపాళ్యం ప్రాంతీయ పశువైద్యశాలలో ఉచిత పశు వైద్య శిబిరంలో నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ పశువులలో వచ్చు గర్భకోశ వ్యాధులపై రైతులకు అవగాహన అవసరమని, వాటిని సకాలంలో గుర్తించి సరైన చికిత్సలు తీసుకోవాలని రైతులకు సూచించారు. వీటిని నిర్లక్ష్యం చేయడం వల్ల పశువులు చూలు నిలవడంలో ఇబ్బందులు ఎదురవుతాయని వాటి వలన పాడి రైతులు నష్టపోతున్నారన్నారు. గర్భధారణకు



పాడి రైతులకు అవగాహన కల్పిస్తున్న వైద్యులు

నోచుకోని సుమారు 60పశువులను పరీక్షించి వాటికి తగిన చికిత్సలు చేసి మందులు పంపిణీ చేశారు. ఈ శిబిరం ఇండియన్ హెర్బ్స్, కారస్ లేబరేటరీ కంపెనీల సహకారంతో నిర్వహించినట్లు తెలిపారు. కార్యక్రమంలో లైవ్‌స్టాక్ అసిస్టెంట్ యాస్మిన్, ఇతర పశువైద్య సిబ్బంది, పాడి రైతులు పాల్గొన్నారు.

ముగిసిన బ్రహ్మోత్సవాలు

ప్రజాశక్తి -రామచంద్రాపురం: అప్పలాయగుంట శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు ధ్వజా అవరోహణంతో ముగిశాయి. మంగళవారం ఉదయం శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి చక్రస్నానం భక్తిశ్రద్ధలతో వైభవంగా నిర్వహించారు. పుష్కరిణికి ఎదురుగా శ్రీదేవి భూదేవి సమేత శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి ఉత్సవ విగ్రహాలకు ఆలయ అర్చకులు స్వప్న తిరుమంజనం నిర్వహించారు. అనంతరం స్వామి శ్రీ చక్రానికి వివిధ రకాల సుగంధ ద్రవ్యాలతో అభిషేకాలు నిర్వహించారు. పుష్పాలతో విశేషంగా అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మంగళ వాయిద్యాలు, భక్త భజనలు, వేద మంత్రోచ్చాణలతో చక్రస్నానం నిర్వహించారు. భక్తులు పుష్కరిణిలో మునిగి మొక్కులు తెచ్చుకున్నారు. సాయంత్రం 6 నుండి 7 గంటల వరకు నవసంధి, మాడవీధి ఉత్సవం నిర్వహించారు. రాత్రి 7 నుండి 7.30 గంటల మధ్య ధ్వజావరోహణం నిర్వహించారు. ధ్వజావరోహణంతో స్వామి బ్రహ్మోత్సవాలు ముగిశాయి. భక్తులకు ఆలయ అధికారులు, తీర్థ ప్రసాదాలు అందించారు. ఈ కార్యక్రమంలో ఏఈవో రమేష్, సూపరింటెండెంట్ శ్రీవాణి, కంకణ బట్టర్ సూర్య కుమార్ ఆచార్యులు, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ శివ కుమార్ పాల్గొన్నారు.

టిడిపి నాయకుల పాదయాత్ర

ప్రజాశక్తి -బుచ్చినాయుడు కండ్రిగ: బుచ్చినాయుడు కండ్రిగ మండలంలోని టిడిపి నాయకులు తమ నాయకుడు నారా చంద్రబాబు నాయుడు నాలుగోసారి ముఖ్యమంత్రి కావాలని తిరుమల వెంకటేశ్వరుడుని మొక్కుకున్నారు. ఈ ఎన్నికల్లో విజయం సాధించడంతో బుచ్చినాయుడు కండ్రిగ టిడిపి మండల అధ్యక్షుడు సుధాకర్‌నాయుడు ఆధ్వర్యంలో మంగళవారం తిరుమలకు టిడిపి నాయకులు పాదయాత్రగా బయలుదేరారు. ఈ సందర్భంగా సుధాకర్ నాయుడు మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మళ్లీ ముఖ్యమంత్రి కావడంతో మొక్కులు తీర్చుకుంటున్నామని తెలిపారు.

'బస్సులు పునరుద్ధరించండి'

ప్రజాశక్తి-గంగాధర నెల్లూరు: జిల్లాలోని కొన్ని రూట్‌లకు బస్సులను తిరువన్నమలై, చిత్తూరు నుంచి కొత్త వెంకటాపురం రాత్రి 10 గంటల బస్సులను పునరుద్ధరణ చేయాలని అలాగే కార్మికుల సమస్యలను పరిష్కరించాలని చిత్తూరు టిడిపి పార్లమెంట్ టిఎన్ టియుసి అధ్యక్షులు మాధవ నాయుడు, పార్లమెంట్ అధికార ప్రతినిధి జీవరత్నం ఆధ్వర్యంలో మంగళవారం 2 డిపో మేనేజర్ రూపశ్రీకి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆర్టీసీలో పనిచేసే కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని కార్మికుల అపరిమిత వైద్య సౌకర్యంని తిరిగి పునరుద్ధరణ చేయాలని కోరారు. డిపో సెక్రటరీ జీవానందం, శేషాద్రి, రాజు, టిడిపి పార్టీ నాయకులు శ్రీకృష్ణంరాజు, ధనుంజయులు పాల్గొన్నారు.

తిరుమలకు పాదయాత్ర



పాదయాత్రగా తిరుమలకు బయలుదేరిన గ్రామస్తులు

ప్రజాశక్తి-పూతలపట్టు: ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా ఎన్డీఏ కూటమి విజయం సాధించి.. ముఖ్యమంత్రిగా చంద్రబాబు ప్రమాణ స్వీకారం చేయడంతో.. పూతలపట్టు మండలం కమ్మగుట్టపల్లి గ్రామానికి చెందిన పలువురు గ్రామస్తులు మంగళవారం తిరుమలకు పాదయాత్ర చేపట్టారు. తమ నాయకుడు అఖండ మెజారిటీతో విజయం సాధించినందువలన గ్రామస్తులంతా కలిసికట్టుగా పాదయాత్ర ద్వారా తిరుమలకు వెళుతున్నట్టు తెలిపారు. ఐదు సంవత్సరాల పాటు తమ నాయకుడు రాష్ట్రానికి సూపరిపాలన అందించాలని వెంకటేశ్వర స్వామి వారిని కోరుకుంటున్నామని వారు తెలిపారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు జై బాబు మరికొందరు పాల్గొన్నారు.

విదేశీ విద్యకు అంబేద్కర్ పేరు.. నేతల హర్షం



మాట్లాడుతున్న మాలమహానాడు నేతలు

ప్రజాశక్తి-పుంగనూరు: విదేశీ విద్యకు అంబేద్కర్ పేరు పునరుద్ధరణ చేస్తూ జీవో తేవడంపై మాల మహానాడు రాష్ట్ర కార్యదర్శి ఎన్ఆర్ అశోక్ హర్షం వ్యక్తం చేశారు. పట్టణంలో మాల మహానాడు కార్యాలయంలో మంగళవారం విలేకరులతో మాట్లాడుతూ సీఎం చంద్రబాబు జీవో తేవడంపై ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ హర్షం వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం అంబేద్కర్ విదేశీ విద్యా విదానానికి అనేపేరును తొలగించడం శోచనీయమని అన్నారు. కొత్తగా ఏర్పడిన టీడీపీ ప్రభుత్వం విదేశీ విద్యకు అంబేద్కర్ పేరును పునరుద్ధరణ చేసి జీఓ ఇవ్వడంపై సంతోషం వ్యక్తం చేశారు. అలాగే గతంలో ఎస్సీ, ఎస్టీలకు చెందిన 27పథకాలను అమలు చేయాలని, ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ నిధులను వంద శాతం ఖర్చు చేయాలనీ బ్యాంక్‌ల ద్వారా రుణాలు ఇప్పించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు శ్రీనివాసులు, నాగరాజ, భాస్కర్, పరమేశ్, ఈశ్వర్, సింగిరిగుంట మంజు, శంకర్ పాల్గొన్నారు.

జెర్రిపోతులను బంధించిన స్నేక్ క్యాచర్



ప్రజాశక్తి-తిరుమల: తిరుమలలో ఒకేరోజు రెండు జర్రిపోతు పాములను బంధించాడు. మంగళవారం మధ్యాహ్నం అధికారుల నివాసం ఉండే బి టైప్ క్వార్టర్స్ వద్ద ఎనిమిది అడుగుల జర్రిపోతు కనపడటంతో వెంటనే పాములను బంధించే భాస్కర్ నాయుడుకి సమాచారం చేరడంతో వెంటనే చేరుకున్న స్నేక్ క్యాచర్ పామును బందించాడు. అదేవిధంగా శిలాతోరణం వద్ద ఆరడుగుల జెర్రిపోతు సమాచారం రావడంతో ఘటనా స్థలానికి చేరుకున్న స్నేక్ క్యాచర్ ఆరడుగుల జర్రిపోతు పామును పట్టుకొని దట్టమైన అటవీ ప్రాంతంలో విడిచిపెట్టాడు. ఈ రెండు పాములను బంధించడంలో స్నేక్ క్యాచర్ చాక చక్యంగా వ్యవహరించి అధికారుల మన్ననలు పొందారు.

సమస్యలపై దృష్టి పెట్టండి

- ముని్సపల్ అడ్మినిస్ట్రేషన్ రీజినల్ డైరెక్టర్ మూర్తి



వాకింగ్ ట్రాక్ పనులను పరిశీలించిన మున్సిపల్ ఆర్‌డి మూర్తి

ప్రజాశక్తి-పుంగనూరు: మున్సిపల్ పరిధిలో ఉన్న సమస్యలపై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ రీజనల్ డైరెక్టర్ మూర్తి తెలిపారు. స్థానిక మున్సిపల్ కార్యాలయాన్ని మంగళవారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. అయన మాట్లాడుతూ పట్టణంలో ఉన్న ప్రధాన సమస్యలను గుర్తించి వాటిని పరిష్కరించాలని కోరారు. సచివాలయ సిబ్బంది కూడా విధులకు సక్రమంగా హాజరు కావడం లేదని తమ దృష్టికి వచ్చాయని తప్పకుండా సచివాలయం సిబ్బంది వారి సమయం ప్రకారం సచివాలయాలకు హాజరు కావాలని కోరారు. మున్సిపల్ సిబ్బంది, సచివాలయ సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. అనంతరం పుంగమ్మ చెరువు కట్టపైన జరిగిన వాకింగ్ ట్రాక్ పనులను పరిశీలించారు. అలాగే సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ వద్ద ఉన్న సోలార్ సిస్టంను పరిశీలించి అధికారులను ప్రశంసించారు. వాకింగ్ ట్రాక్ పనులు కూడా బాగా చేశారని సంతృప్తి వ్యక్తం చేశారు. ఇంతటితో వీటిని వదిలేయకుండా మరింత అభివృద్ధి చేయాలని సూచించారు. సిబ్బంది పర్యవేక్షణ ఎప్పుడూ ఉండాలని చెప్పారు. కార్యక్రమంలో కమిషనర్ నరసింహ ప్రసాద్, మున్సిపల్ డిఈ మహేష్, ఏఈ కృష్ణకుమార్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

ముందస్తు జాగ్రత్తలతో మలేరియా దూరం



- జిల్లా మలేరియా సబ్ యూనిట్ అధికారి పీరు సాహెబ్

ప్రజాశక్తి-చిత్తూరు డెస్క్: మలేరియా బారిన పడకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా మలేరియా సబ్ యూనిట్ అధికారి పీరూ సాహెబ్ అన్నారు. మంగళవారం బంగారుపాళ్యం మండలంలోని ప్రభుత్వ వసతి గృహాల్లో తనిఖీలు చేపట్టారు. ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం మలేరియా, డెంగీ వ్యాధులు ప్రబలుతున్నట్లు పేర్కొన్నారు. వ్యాధులను నివారించేందుకు కిటికీలకు దోమతెరలు, మురికి కాలువలు శుభ్రం చేయడం వలన దోమలు వృద్ధిని తగ్గించవచ్చునన్నారు. అనంతరం హాస్టల్ వార్డన్‌లకు నోటీసులు ఇచ్చారు. కార్యక్రమంలో మండల సూపర్వైజర్ హరికృష్ణ, ఎంఎల్‌హెచ్‌పి దిలీప్, ఆరోగ్య కార్యకర్త రోజా, రమణి, వసతి గృహ అధికారులు గీత, వెంకట సుబ్బయ్య, పల్లవి, వినాయక ఆశా కార్యకర్త పుణ్యవతి తదితరులు పాల్గొన్నారు.

ఇప్పటికైనా పుంగనూరు మీదుగా
రైల్వే లైన్ సాధిస్తారా..?

- జిల్లా ప్రియాంక సేవాదళ్ అధ్యక్షులు సజ్జద్ బాషా

ప్రజాశక్తి-పుంగనూరు: గతంలో పలుసార్లు పుంగనూరు మీదుగా బెంగళూరుకు రైల్వే ఏర్పాటుకు ప్రయత్నిస్తామన్న హామీని ఈ సారైనా నెరవేర్చాలంటూ జిల్లా ప్రియాంక సేవాదళ్ అధ్యక్షుడు ఎస్.సజ్జద్ బాషా మంగళవారం ఓ ప్రకటనలో డిమాండ్ చేశారు. రాజంపేట ఎంపీగా మూడుసార్లు గెలిచి పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి ఏపీలో ఆయన పార్లమెంట్ సెగ్మెంట్లో మదనపల్లి–బెంగళూరు రైల్వే లైను ఇప్పటికైనా సాధిస్తారా అని ప్రశ్నించారు. ఇప్పటికే పూర్తి కావలసిన కడప–బెంగళూరు వయా పుంగనూరు రైల్వే లైను పెండింగ్‌లో ఉందన్నారు. ఈ ప్రాజెక్టు కొన్ని కారణాలవల్ల నిలిచిపోయింది, మూడవసారి ఎంపీగా బాధ్యతలు చేపట్టిన ఎంపీ ఈ ప్రాజెక్టును సాధించాలని డిమాండ్ చేశారు.

విద్యా సామగ్రి వితరణ

ప్రజాశక్తి-సోమల: మండలంలోని వల్లిగట్ల పంచాయతీ కూకటివారిపల్లె గ్రామంలోని ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు గ్రామానికి చెందిన కే.కదిరప్ప పాఠశాల విద్యార్థులకు విద్యా సామగ్రిని వితరణ చేశారు. తన కుమార్తె యోషిత మూడవ పుట్టినరోజు సందర్భంగా విద్యార్థులకు అవసరమైన నోటు పుస్తకాలు, పలక, బలపంలను పంపిణీ చేసినట్లు తెలిపారు. పలువురు ఆయనను అభినందించారు.